# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 231 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 13 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-



DOWNLOAD APP విశ్వంవాయిస్

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ విశేషాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్, ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం



www.viswamvoice.com/download


# ఏపీ ఇంటర్ ఫలితాలు.. కృష్ణా జిల్లా టాప్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 67 శాతం, ద్వితీయ సంవత్సరం 78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలికలు 71 శాతం, బాలురు 64 శాతం పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో బాలికలు 81 శాతం, బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమ స్థానం సాధించింది. 81 శాతంతో గుంటూరు ద్వితీయ స్థానం, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి. 48 శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో ఉంది. రెండో సంవత్సరం ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా మొదటి స్థానం సాధించగా.. 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలు రెండో స్థానంలో నిలిచాయి. 84 శాతంతో విశాఖ జిల్లా మూడో స్థానం దక్కించుకుంది. 63 శాతంతో చిత్తూరు జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది.

రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ ఫీజు చెల్లింపునకు ఈ నెల 18 నుంచి 24 వరకు అవకాశం కల్పించారు. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ఏపీ ఎన్నికలపై.. సంచలన సర్వే

## అధికారంలోకి వచ్చేది ఆ పార్టీ...



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచార వేడి ఉధృతమైంది. అన్ని పార్టీలు కదనరంగంలోకి దూకాయి. ఎన్నికల సంగ్రామంలో చావో రేవో తేల్చుకోనున్నాయి. దీనికి అవసరమైన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో తల మునకలయ్యాయి.పోలింగ్ గడువు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో సర్వేలు జోరందుకున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అన్ని సర్వే సంస్థలు కూడా ఏపీ ఎన్నికలపై తమ సర్వేలను నిర్వహిస్తోన్నాయి. ఎప్పటికప్పుడు వాటిని విడుదల చేస్తూ వస్తోన్నాయి. అభ్యర్థుల జాబితా మొదలుకుని ప్రచార కార్యక్రమాలు, వాటికి లభిస్తోన్న జనాదరణ, ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయగల అన్ని పరిణామాలను కూడా తమ సర్వే కోసం పరిగణనలోకి తీసుకుంటోన్నాయి.

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందనే విషయాలపై దాదాపుగా అన్ని సర్వే సంస్థలు కూడా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపిన విషయం తెలిసిందే. జాతీయ స్థాయి సర్వేలు సైతం ఈ విషయాన్నే ధృవీకరించాయి.

జన్‌మత్, పొలిటికల్ క్రిటిక్, లోక్‌పోల్, ఆత్మసాక్షి సంస్థలు తన సర్వే వివరాలను వెల్లడించాయి.ఇప్పుడు తాజాగా ఓ సర్వే వెలుగులోకి వచ్చింది. ఒక్కో నియోజకవర్గంలో 600 మంది చొప్పున 157 స్థానాల్లో 1,05,000 మంది అభిప్రాయాలను సేకరించారు ఈ సర్వే కోసం. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 7వ తేదీ




వివరాలు 2లో..

## రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను

# తరిమికొడదాం : చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో (శుక్రవారం) టీడీపీ ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడారు. కరువు, తుపాను కారణంగా రైతులు చాలా నష్టపోయారని%ో% అయితే తుపాన్ల కంటే అసమర్థ ముఖ్యమంత్రి వల్లే ఎక్కువ నష్టపోయామన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసే దిక్కు లేదు. తుపాను వల్ల నష్టం జరిగితే ముఖ్యమంత్రి పరామర్శకు రాలేదన్నారు. ఇప్పుడు రైతుల కోసం సీఎం జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఓటు వేసిన వారినే కాటు వేసే రకం జగన్ అని విమర్శించారు. రాజధాని విషయంలో జగన్ 3 ముక్కలాట ఆడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు%ో% అమరావతి పూర్తైతే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఉపాధి కోసం యువత హైదరాబాద్ , బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. ఏపీలో రాక్షస పాలన కొనసాగుతోందని, వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుండి పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని.. ప్రజలకు రూ.10 ఇచ్చి.. రూ.100 తీసుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీలో కొందరు మంచివాళ్లు.. మరికొందరు రౌడీలున్నారని..

వివరాలు 2లో..

# సత్తెనపల్లిలో.. జనమాల

## సీఎం జగన్ యాత్రకు అపూర్వసాగతం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు పల్నాడు జనం బ్రహ్మరథం పట్టారు. %--% జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా సాగుతోంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో వైఎస్ జగన్‌కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. బస్సుయాత్రలో వస్తున్న జగన్‌కు భారీ గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు. సత్తెనపల్లి ప్రధానరహదారి జనంతో కిక్కిరిసింది. జననేతకు అడుగడుగునా మహిళలు నీరాజనం పలికారు. సత్తెనపల్లికి దాదాపు రెండు కిలోమీటర్ల ముందే బారులు తీరిన జనం. సత్తెనపల్లి మెయిన్‌రోడ్‌కి ఇరువైపులా సీఎం కోసం బారులు తీసిన మహిళలు, అవ్వాతాతలు, అన్నదాతలు.

గుమ్మడి కాయలు, హారతితో దిష్టితీసి మహిళలు ఆత్మీయ స్వాగతం

వివరాలు 2లో..

## మూడవ దశ ఎన్నికల

# నోటిఫికేషన్ జారీ




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మూడోదశ పోలింగ్ నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం జారీ చేసింది. మొత్తం 12 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 94 లోక్‌సభ నియోజకవర్గాలకు మే 7న పోలింగ్ నిర్వహించనుంది. ఈ నెల 12 నుంచి 19 వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోడానికి గడువు నిచ్చింది. అసోం-4, బీహార్-5, చత్తీస్‌గడ్-7, గోవా-2, గుజరాత్-26, కర్ణాటక-14, మధ్యప్రదేశ్-8, మహారాష్ట్ర-11, ఉత్తర ప్రదేశ్-10, పశ్చిమబెంగాల్-4, దాద్రానగర్ హవేలీ అండ్ డామన్ దయ్యూ-2, జమ్మూకాశ్మీర్-1 స్థానాలకు మూడవ దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# ఈ ఏడాది జోరు వానలు

- ముందుగానే రుతుపవనాలు
- ఎల్‌నినో ప్రభావానికి బ్రేక్
- హిందూ మహాసాగరంలో లానినో
- ఒక్కసారిగా చల్ల బడుతున్న వాతవరణం
- జూన్ రెండో వారం నుంచే జోరుగా వానలు
- సెప్టెంబర్ వరకు దంచికొట్టనున్నాయి
- అన్నదాతలకు వాతావరణ శాఖ తీపి కబురు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

గతేడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. పంటలు పండించేందుకు సరిపడా నీరు లేక కష్టాలను అనుభవించారు. ఎల్?నినో ప్రభావంతో దేశమంతా కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నిచోట్ల నోటికాడికి వచ్చిన పంటలు నీటి ఎద్దడితో ఎండిపోయి పశువులకు మేతగా మారాయి. దీంతో వ్యవసాయమే వృత్తిగా జీవిస్తున్న రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు తీపి ఇండియన్ మెట్రలాజికల్ డిపార్ట్ మెంట్ (ఐఎండీ) కబురు తీసుకొచ్చింది. ఈసారి ముందుగానే రుతుపవనాలు వచ్చే అవకాశం ఉన్నట్లు శుక్రవారం వెల్లడించింది. అంతే కాకుండా ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తాయని చల్లని కబురును అందించింది.

**హిందూ మహాసముద్రంలో మార్పులు**

ఈ ఏడాది రుతుపవనాలు కాస్త ముందుగానే వచ్చే అవకాశమున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. ఎన్నడూలేని విధంగా ఈసారి హిందూ మహాసముద్రం డైపోల్ (ఐఓడీ), లానినా పరిస్థితులు ఏకకాలంలో క్రియాశీలకం కానుండటంతో వర్షపాతం కూడా అధికంగా నమోదయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. హిందూ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉండకపోవడాన్ని (ఐఓడీ) అని, మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా చల్లాగా మారటాన్ని లానినా అని అంటారు. ఈ రెండు ప్రక్రియలు ఏకకాలంలో

వివరాలు 2లో..

# మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

- పులివెందుల ప్రజలకు షర్మిల విజ్ఞప్తి
- చిన్నాన్న చంపించారు
- కేసుల్లో ఉన్నోళ్లు దర్జాగా తిరుగుతున్నారు
- అన్న జగనే సీటిచ్చారు
- రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. అక్రమార్జనే ఉంది
- మీ రాజన్న బిడ్డను గెలిపించండి
- లింగాల మండల కేంద్రంలో ఉద్రిక్తత
- పర్యటనను అడ్డకున్న వైసిపి కార్యకర్తలు
- స్పందించిన పోలీసులు.. అక్కడ నుంచి తరిమివేత




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల రెడ్డి తన సొంత గడ్డ పులివెందులలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మూడు రోజుల విరామం అనంతరం శుక్రవారం వైఎస్ వివేకానంద రెడ్డి తనయ సునీత రెడ్డి వెంట రాగా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి నుంచి ఆమె బస్సు యాత్ర ప్రారంభమైంది. వేంపల్లి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఇది నా సొంత గడ్డ. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డిని ఆశీర్వదించిన మీకు చేతులెత్తి నమస్కరిస్తున్న. నేను మీ బిడ్డను. మీ ఇంటి ఆడపడుచును. వచ్చే ఎన్నికల్లో కడప లోక్‌సబ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. నన్ను ఆశీర్వదించండి అని షర్మిలా చేతులెత్తి నమష్కరించారు.

**చిన్నాన్నను దారుణంగా చంపేశారు..**

మా చిన్నాన్న వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేశారు. హత్య చేసిన వాళ్లు ఎవరు?.. చేయించింది ఎవరు?.. మీకు తెలుసు. హత్య జరిగి ఐదేళ్లు అవుతున్నా నిందితులకు ఎటువంటి శిక్షలు పడలేదు. దర్జాగా తిరుగుతున్నారు. వారిని ఎవరు కాపాడుతున్నారో మీకు తెలుసు. ప్రజలు ఓట్లు వేస్తే కనీసం కృతజ్ఞత లేదు. జగన్‌కు ఓట్లు వేసి గెలిపించేది హత్యలు చేయించడానికా? అని షర్మిల ప్రశ్నించారు. ఇక్కడే ఇంత అన్యాయం జరుగుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు.

**అభివృద్ధి లేదు.. అక్రమార్జనే**

రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అన్నది లేదు. ప్రత్యేక హెూదా లేదు.. పోలవరం పూర్తి కాలేదు.. కడప స్టీల్ ఫ్యాక్టరీ అతి గతి లేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలు, దౌర్జన్యాలు చేస్తూ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. చిన్నాన్న వివేకను హత్య చేసిన నిందితులు యథేచ్ఛగా బయట తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారన్నారు. వివేకా హత్య కేసులో

వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## మేనిఫెస్టోలో విద్య, వైద్యానికి చోటేది..?

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల సాధన ద్వారా అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు ఉచితాలతో మేనిఫెస్టోలను నింపేస్తున్నాయి. ఓట్లే లక్ష్యంగా ప్రకటితమవుతున్న మేనిఫెస్టోల ఆర్థిక భారాన్ని కనీసంగా కూడా అంచనాలు వేయకుండా పేజీలకు పేజీల హామీలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఆర్థిక తాహత్తుకు మించి హామీలు ఇచ్చి ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక పాలక పార్టీలు సతమతమవుతున్నాయి.

దీనికి ప్రాంతీయ, జాతీయ పార్టీలు ఏవీ మినహాయింపు కావు. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో మేనిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన పార్టీలు లేవనడం అతిశయోక్తి కాదు. మేనిఫెస్టోల్లో చాలా వరకు వ్యక్తిగతంగా లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారు తప్ప సామూహికంగా సమాజానికి ఉపయోగపడే వరాలను ప్రకటించడంలో పార్టీలు విఫలమవుతున్నాయి. ప్రధానంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకు పాలకులు ఏవి ఇచ్చినా ఇవ్వకున్నా విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా ఇస్తే అంతకు మించిన సామాజిక న్యాయం మరొకటి వుండదని కుండబద్దలు కొట్టినట్లు ఎప్పుడో హితోపదేశం చేశారు. కాని పాలకులకు ఆయన హితోపదేశాలు చెవికెక్కడం లేదు. లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోల్లో కూడా చాలా వరకు వ్యక్తిగతంగా కుటుంబాలకు లాభం చేకూర్చే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నారు.

ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళలే లక్ష్యంగా గ్యారంటీలను ప్రకటిస్తున్నది. కర్నాటక, తెలంగాణల్లో గ్యారంటీల మేనిఫెస్టో విజయవంతం కావడంతో దానిని జాతీయ స్థాయిలో కూడా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రకటించింది. ఇందులో కీలకమైనవి మహిళలకు ఏడాదికి ఉచితంగా రూ. లక్ష నగదు, పరిమితులు లేని రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం ఉద్యోగాలు అంటూ మేనిఫెస్టోను అత్యంత ఆకర్షణీయంగా ప్రకటించింది. ఇవన్నీ అమలు కాని హామీలని బిజెపి ప్రకటించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మాత్రం హిందూత్వ ఎజెండాతో మరోసారి అధికారంలోకి రావాలని హామీలను గుప్పిస్తున్నది. ముఖ్యంగా బిజెపి జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం, ఉమ్మడి పౌరస్మృతిని అమల్లోకి తెస్తామని ఈ పార్టీ చెబుతున్నది.

ఆర్థికంగా దేశాన్ని ప్రపంచంలోనే మూడో స్థానంలోకి తీసుకొస్తామని ఇంతకు మించిన ప్రగతి ఏ దేశంలోనైనా సాధ్యమవుతుందా అని ఆ పార్టీ ప్రశ్నిస్తున్నది. కీలకమైన నిరుద్యోగం, పేదరికం, ధరల మంట గురించి ఆ పార్టీ ప్రస్తావించడం లేదు. అయితే ఉచితాలు లాంటి పథకాల జోలికి వెళ్ళకుండా అయోధ్యలో రామ మందిరం లాంటి భావోద్వేగ ఎజెండాతో మూడోసారి ఓట్లు కొల్లగొట్టాలని ఆలోచిస్తున్నది. ఈ రెండు ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు రెండు ఎన్‌డిఏ, 'ఇండియా' కూటమిల్లోని పార్టీలేవీ అంబేద్కర్ ప్రవచించిన ఉచిత విద్య, వైద్యం, న్యాయం గురించి కనీసం ఆలోచించినట్టు కూడా కనిపించడం లేదు. ఉచితంగా ఇవ్వకున్నా కనీసం ఈ సేవలు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందుబాటులోనైనా ఉంచుతామని హామీని కూడా ఇవ్వకపోవడం మేనిఫెస్టోల డొల్లతనం కనిపిస్తున్నది.

వ్యక్తిగతంగా లబ్ధి చేకూర్చే నగదు కొంత మేలు చేకూర్చినా దానికి మించిన లాభం సామూహికంగా సమాజానికి ఉపయోగపడే విద్య, వైద్యం, న్యాయం ద్వారా ఒనగూరుతుంది. ప్రస్తుత సమాజంలో దేశమంతటా ఈ మూడు సేవలు పేదలకే కాదు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేవు. విద్య, వైద్యం, చివరకు న్యాయం ఫక్తు వ్యాపార వస్తువులుగా మారాయి. ప్రజల సగటు జీవన వ్యయంలో సింహ భాగం ఈ సేవలకు ఖర్చు చేయలేక 60 శాతం దాకా ప్రజలు అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వ రంగంలో ఈ సేవలు ఉచితమని చెప్పినా అక్కడ నాణ్యంగా అందుబాటులో లేకపోవడం, ప్రైవేటును ఆశ్రయించే ఆర్థిక స్తోమత లేక పేద వర్గాలు సతమతమవుతున్నా ప్రధాన పార్టీలకు ఈ విషయమై జ్ఞానోదయం ఇప్పటికీ కలుగకపోవడాన్ని మించిన విషాదం మరొకటి లేదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## మహిళపై వేధింపులు,మానసిక క్షోభకు గురిచేస్తున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

**బాధితురాలుకు ప్రాణహాని ఉంది,**

**న్యాయం చేయాలని బాధితురాలు అవేదన..**

**నిందితులపై కడియం పోలీసులకు ఫిర్యాదు**

**కడియం, విశ్వంవాయిస్ దినపత్రిక:** సమాజంలో సత్ప్రవర్తన తో మెలుగుతూ క్రైస్తవ ఆధ్యాత్మిక సమాజాన్ని దైవ మార్గం వైపు భక్త జనాన్ని నడిపిస్తూ ఆదర్శవంతంగా, నీతివంతంగా ఉండవలసిన ఒక చర్చి పాస్టరు బైబిల్ బోధనలకు విరుద్ధంగా ఒక క్రైస్తవ కుటుంబం పట్ల వేధింపులకు, మానసిక క్షోభకు గురిచేస్తూ సభ్య సమాజంలో తలదించుకునేలా ప్రవర్తిస్తున్న తీరు దైవజనుల పట్ల చులకన భావం కలిగించేలా ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కడియం మండలం జేగురు పాడు గ్రామానికి చెందిన దుడే జ్యోతి అనే మహిళ తన భర్త దుడే వేణుగోపాలకృష్ణ ఇద్దరు పిల్లలతో క్రైస్తవ మతాచారం ప్రకారం జీవిస్తున్నారు, ఇదే గ్రామానికి చెందిన చర్చి నిర్వహిస్తున్న గారపాటి వీరేంద్ర తో వేణుగోపాల్ కు స్నేహం ఏర్పడింది. వీరిద్దరికి వేరొక మహిళలతో వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నాయి.వీరిద్దరూ కలిసి పథకం ప్రకారం దుడే జ్యోతిని చర్చి ప్రాంగణంలోనూ, గ్రామంలోను రానివ్వకుండా చేయాలనే ఉద్దేశంతో ఆమె వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ గత రెండు మూడు ఏళ్లుగా చెడు ప్రచారం చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని బాధితురాలు వాపోయింది. వీరి చెడు ప్రచారం తో విసిగిపోయిన మూడవసారి జ్యోతి కడియం పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు న్యాయవాదితో కలిసి జ్యోతి మీడియాతో మాట్లాడింది. తన భర్త వివాహేతర




సంబంధం పెట్టుకోవడంతో తమ మధ్య ఆస్తి, కుటుంబ వివాదాలు తలెత్తిన్నాయన్నారు., వీటిని అడ్డం పెట్టుకొని వేణుగోపాల్ చర్చి పాస్టరు గారపాటి వీరేంద్రతో కలిసి తనపై రకరకాలు బెదిరింపులకు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారని ఆమె తెలిపారు . వారిద్దరూ కలిసి జేగురుపాడు లోని తన ఇంటి వద్దను,పనిచేస్తున్న ప్రాంతంలకు వచ్చి అసభ్యంగా మాట్లాడుతూ ప్రవర్తిస్తూ కేసులు ఉపసంహరించుకోవాలని, లేదంటే చంపుతామని బెదిరిస్తున్నారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తాను గతంలోనూ కడియం పోలీస్ స్టేషన్లో రెండుసార్లు ఫిర్యాదు చేశానని, అయితే కేసు నమోదు చేయలేదని దాంతో వారు మరింత చెలరేగిపోతున్నట్లు వాపోయింది. వీరీ వేధింపుల వల్ల తనతో పాటు, వృద్ధులైన తన తల్లిదండ్రులకు గుండెపోటు సంబంధిత తీవ్ర అనారోగ్య సమస్యలు, మానసిక క్షోభకు గురవుతున్నామని, వీరిద్దరి నుంచి ప్రాణ హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ధవలేశ్వరంలో తన పేరు మీద కోట్ల రూపాయలు విలువైన ఇల్లు ఉందని, వ్యాపారం ప్రారంభిస్తారని, కుటీర పరిశ్రమ పెడుతున్నానని, బ్యాంకులో రుణం చేస్తున్నానని తన తన భర్త వేణుగోపాల్ మాయమాటలు చెప్పి తన చేత బలవంతంగా సంతకాలు చేయించుకొని ఆ ఆస్తిని ఇతరులకు అమ్మి వేశాడని తెలిపింది .బాదిత రాలు తరుపున న్యాయవాది దేవి భవాని మాట్లాడుతూ, బాధితురాలు తరుపున ప్రభుత్వం తనను న్యాయవాదిగా నియమించిందని, బాదిత మహిళ చెప్పినదంతా వాస్తవమేనన్నారు. వేరే మహిళతో దూడే వేణుగోపాల్ కు వివాహేతర సంబంధం ఉందని, తన క్లైంట్ ను బెదిరింపులకు గురి చేసి ఆమె ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నాడని, లీగల్ గా విడాకులు పొందిందని ప్రస్తుతం కోర్టులో జీవన భృతి కోసం భరణం, ఆస్తి తగాదా పై తాము న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. అయినప్పటికీ నిందితులు బెదిరింపులు ఆపలేదని, కడియం పోలీస్ స్టేషన్లో రెండుసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. బాధిత మహిళకు ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి పిర్యాది మహిళకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జ్యోతి వెంట ఆమె తల్లిదండ్రులు సువర్ణ పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం ఇన్స్పెక్టర్ తులసీధర్ మాట్లాడుతూ బాధితురాలి జ్యోతి ఫిర్యాదు చేసిందని,నిందితులను విచారించి వాస్తవాల ఆధారంగా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# సిబిఐ కస్టడీకి కవిత

**న్యూఢిల్లీ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో చుక్కెదురయింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆమె రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు ఆమె పిటిషన్లను కొట్టి వేసింది. తనను అరెస్ట్ చేయడం, తనను ప్రశ్నించడం రెండు అంశాలపై ఆమె రెండు పిటిషన్లు వేశారు. ఈ రెండు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. మరోవైపు, కవితను ఐదు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలనే పిటిషన్ పై కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఈ పిటిషన్ పై తీర్పును జడ్జి రిజర్వ్ లో పెట్టారు. కాసేపట్లో తీర్పును వెలువరించనున్నారు. ఒకవేళ కవితను కోర్టు కస్టడీకి ఇస్తే... ఆమెను సీబీఐ కార్యాలయానికి తరలిస్తారు.



# 25న సీఎం జగన్ నామినేషన్

**సీఎం జగన్ నామినేషన్ కు ముహూర్తం ఖరారు**

**ఈ నెల 24న శ్రీకాకుళం నుంచి నేరుగా పులివెందుల చేరుకోనున్న సీఎం జగన్**

**పులివెందులలో నామినేషన్ అనంతరం సభకు హాజరు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 25న పులివెందులలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. సీఎం జగన్ ఏప్రిల్ 24న శ్రీకాకుళంలో బస్సు యాత్ర ముగించుకుని నేరుగా పులివెందుల వెళ్లనున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం బహిరంగలో పాల్గొంటారు. కాగా, ఈ నెల 22న సీఎం జగన్ తరఫున ఎంపీ అవినాశ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. ఇది ముందు జాగ్రత్త కోసమేనని తెలుస్తోంది. జగన్ గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్వీ సతీశ్ కుమార్ రెడ్డిపై 90 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో జగన్ గెలుపొందారు. అంతకుముందు, 2014లోనూ సతీశ్ కుమార్ పై జగన్ విజయం సాధించారు. ఈసారి పులివెందులలో సీఎం జగన్ కు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి బీటెక్ రవి పోటీలో ఉన్నారు.




## ఏపీ ఎన్నికలపై సంచలన సర్వే...

(మొదటిపేజీ తరువాయి)

వరకు ఈ సర్వే కొనసాగింది. వాటన్నింటినీ క్రోడీకరించిన అనంతరం ఫలితాలను విడుదల చేశారు.ఈ సర్వేలో కూడా వైఎస్ఆర్సీపీ ప్రభంజనం కనిపించింది. ఏపీలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ 103 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయఢంకా మోగిస్తుంది. తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీకి 39 స్థానాలు మాత్రమే దక్కుతాయి. మిగిలిన మరో 33 సీట్లల్లో వైఎస్ఆర్సీపీ- టీడీపీ కూటమి మధ్య హోరాహోరీ పోరు నడుస్తుంది. ఇందులో కూడా 20 నుంచి 25 సీట్లు వైఎస్ఆర్సీ ఖాతాలో పడతాయి.లోక్‌సభ నియోజకవర్గాల విషయానికి వస్తే 20 నుంచి 21 స్థానాల్లో వైఎస్ఆర్సీపీ విజయ కేతనాన్ని ఎగురవేస్తుంది. ఇక్కడ కూడా టీడీపీ కూటమికి ఎదురుదెబ్బలు తప్పకపోవచ్చు. 4 నుంచి 5 స్థానాల్లో మాత్రమే టీడీపీ కూటమి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉన్నట్లు సర్వే అంచనా వేసింది.ఉమ్మడి జిల్లాలవారీగా శ్రీకాకుళం- వైసీపీ 7, టీడీపీ 2, (హోరాహోరీ 2), విజయనగరం- వైసీపీ 7, టీడీపీ 1, (హోరాహోరీ 1), విశాఖపట్నం- వైసీపీ 5, టీడీపీ 6, (హోరాహోరీ 4), తూర్పు గోదావరి- వైసీపీ 6, టీడీపీ 8, (హోరాహోరీ 5), పశ్చిమ గోదావరి- వైసీపీ 6, టీడీపీ 5, (హోరాహోరీ 4), కృష్ణా- వైసీపీ 6, టీడీపీ 6, హోరాహోరీ 4, గుంటూరు- వైసీపీ 8, టీడీపీ 4, (హోరాహోరీ 5) స్థానాలను గెలుచుకుంటాయి. ప్రకాశం- వైసీపీ 8, టీడీపీ 2, (హోరాహోరీ 2), నెల్లూరు- వైసీపీ 9, టీడీపీ 0, (హోరాహోరీ 1), కడప- వైసీపీ 10, టీడీపీ 0, కర్నూలు- వైసీపీ 13, టీడీపీ 0, (హోరాహోరీ 1), అనంతపురం- వైసీపీ 9, టీడీపీ 3, (హోరాహోరీ 2), చిత్తూరు- వైసీపీ 10, టీడీపీ 2, (హోరాహోరీ 2) సీట్లు గెలుస్తారని సర్వే వెల్లడించింది.

## రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను తరిమికొడదాం : చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

ఆ రౌడీలు మనకు వద్దని ఆయన పిలుపునిచ్చారు. జగన్ బహిరంగ సభలకు వెళ్లకపోతే పెన్షన్లు కట్ చేస్తున్నారని.. వైసీపీ ప్రభుత్వం మరీ ఉన్మాదంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఐదేళ్లలో పోలవరం ఎంత పూర్తైంది? రోడ్లపై గుంతలు పూడ్చలేని వారు మూడు రాజధానులు ఎలా కడతారు?' అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

## సత్తెనపల్లిలో.. జనమాల

(మొదటిపేజీ తరువాయి)

పలికారు. దారిపొడువునా అన్న మళ్లీ నువ్వే వస్తావ్.. ప్లకార్డులు అంటూ అభిమానులు ప్రదర్శించారు. జగన్‌తో పాటు సత్తెనపల్లిలో కదిలిన జనప్రవాహం పరవళ్లు తొక్కింది. మళ్లీ సీఎం కావాలి, జగన్ పాలనలో సంతోషంగా ఉన్నాం, సింహం ఎప్పుడూ సింగిల్ గానే వస్తుంది అంటూ జనం నీరాజనం పలికారు.

## ఈ ఏడాది జోరు వానలు

(మొదటిపేజీ తరువాయి)

సంభవించడం అత్యంత అరుదైన విషయమని, ఇది నైరుతి రుతుపవనాల ఆగమనాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు.

**సాధారణం కంటే అత్యధిక వర్షం..**

సాధారణంగా జూలై నుంచి సెప్టెంబర్ మధ్య నమోదయ్యే అత్యధిక వర్షపాతం ఈసారి అంతకన్నా ముందే నమోదు కావచ్చని అంచనా వేస్తున్నారు. ఇక అరేబియా సముద్రంలో ఏర్పడే అల్పపీడనాలు పశ్చిమ, వాయవ్య భారతంలో ఎక్కువకాలం కొనసాగే అవకాశాలున్నాయని తెలిపారు. దీంతో వర్షపాతం భారీగా ఉంటుందని పేర్కొన్నారు.

**ఎల్ నినో ప్రభావంతో తిప్పలు**

భారతదేశం వ్యవసాయాధారిత దేశం. మెజారిటీ ప్రజలు వ్యవసాయంపైనే ఆదారపడి జీవిస్తున్నారు. పంటలు బాగా పండాలంటే సాగు నీరు ఎంతో ముఖ్యం. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక వ్యవసాయం అస్తవ్యస్తంగా మారిపోయింది. అయితే లానినోపరిస్థితుల కారణంగా ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే వచ్చి దేశ వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భగభగ ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రజలు ఇంట్లో నుంచి బయటికి రావాలంటేనే జంకుతున్నారు. ఎండ తీవ్రతతో పలు ప్రాంతాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే వర్షాకాలంలో ఈ సారైనా వర్షాలు పడతాయో లేదో అని ఆందోళన చెందుతున్న ప్రజలకు ఇది మంచి వార్తే.. ఈ ఏడాది జూన్ రెండో వారం నుంచే విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న రైతులు, సాధారణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)

అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవని చెప్పారు. సీబీఐ ఎంపీ అవినాష్ రెడ్డిని నిందితుడని చెప్పిందని మరీ చర్యలేందుకు తీసుకోలేదని నిలదీశారు.అలాంటి వ్యక్తికే ఈ ఎన్నికల్లో మళ్లీ జగన్ టిక్కెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇది హత్యా రాజకీయాలను ప్రోత్సహించినట్లేనని చెప్పారు. హత్య చేసిన నిందితులను గెలిపించాలని జగన్ చూస్తున్నారన్నారు. వివేకా స్వయానా జగన్‌కి బాబాయి అవుతారని.. ఈ హత్యపై కనీసం న్యాయం చేసే పరిస్థితి లేదని వైఎస్ షర్మిలా మండిపడ్డారు.

**మీ రాజన్న బిడ్డను గెలిపించండి**

నిందితులను దగ్గరుండి మరీ కాపాడుతున్నారని, ఇలాంటి నిందితులు చట్టసభల్లో అడుగుపెట్టవద్దని అన్నారు. సునీతాకు తాను అండగా నిలబడ్డానని చెప్పారు. అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కడప స్థానం నుంచి పోటీ చేస్తున్నాను. న్యాయం ఒకవైపు, అధర్మం ఒక వైపు ఉందన్నారు. వైఎస్ బిడ్డ ఒక వైపు ..వివేకాను హత్య చేసిన నిందితుడు ఇంకొవైపు ఉన్నారని చెప్పారు. ఒకవైపు ధర్మం, మరో వైపు అధికారం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎవరిని గెలిపించాలో ఆలోచించాలని వైఎస్ షర్మిల అన్నారు. మీ ఆడబిడ్డను. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఆశీర్వదించండి. మీ రాజన్న బిడ్డను గెలిపించండి అంటూ నియోజకవర్గ ప్రజలకు షర్మిల విజ్ఞప్తి చేశారు.

**వీళ్లు చట్టసభలకు వెళ్లకూడదు: సునీత**

వివేకానంద రెడ్డి తనయ సునీత రెడ్డి మాట్లాడుతూ.. నాన్న వివేకానంద రెడ్డి హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరు మరోసారి చట్ట సభలకు వెళ్లకూడదన్నారు. అకారాన్ని అడ్డం పెట్టుకొని ఇటువంటి శిక్షలు అనుభవించకుండా సమాజంలో దర్జాగా తిరుగుతున్నారని అటువంటి వారిని, వారికి మద్దతు ఇచ్చే వారిని కూడా ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారం పులివెందుల నియోజక వర్గంలోని వేముల, సింహాద్రిపురం, పులివెందుల మీదుగా సాగుతోంది. పులివెందుల ప్రజల నుంచి ఆమె ఒక మంచి స్పందన లభిస్తోంది.

**లింగాల మండల కేంద్రంలో ఉద్రిక్తత**

షర్మిల పర్యటన లింగాల మండలం చేరుకున్న సందర్భంగా కొందరు వైసిపి కార్యకర్తలు అడ్డుకున్నారు.. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సకాలంలో స్పందించిన పోలీసులు వారిని అక్కడ నుంచి తరిమివేశారు.

## బొబ్బిలిలంక గ్రామంలో బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో జనసేన,తెలుగుదేశం, బీజేపి రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ బత్తుల వెంకటలక్ష్మి తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బొబ్బిల్లంక గ్రామంలో, ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన, తెలుగుదేశం ,బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించండి అని బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అభ్యర్థించారు. బలరామ కృష్ణ పై ఉన్న నమ్మకంతోనే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఈ టికెట్ను కేటాయించారని తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు ఈ టిక్కెట్ విషయంలో బత్తుల బలరామ కృష్ణకు అవకాశం ఇవ్వాలని కోరిన రీతిలో టికెట్ వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని బొబ్బిలిలంక గ్రామంలోఅభివృద్ధి లేదని ఫ్లెక్సీలు టీవీలోనే అభివృద్ధి తప్ప గ్రామాలలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు .ఇళ్ల స్థల విషయంలో పట్టాలు ఇచ్చారు, గాని అక్కడ స్థలాలు లేవని ఎక్కడ చూసినా ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధి జరగలేదని గాజు గ్లాసుపై ఓటు వేసి బలరామ కృష్ణ కు ఎమ్మెల్యే గాఅవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం: పాస్టర్ రాజాజీ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అని పాస్టర్ రాజాజీ మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక వైద్య నగర్ కాకినాడ రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కాకినాడ రూరల్ పరిధిలోని గోడారిగుంట మూడో డివిజన్ కి చెందిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ రాజాజీ ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు సాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛంతో ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన క్రైస్తవ సంఘ కాపరులతో పాస్టర్ రాజాజీ మాట్లాడుతూ శకుంతనపురి కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం, దానికి 40 గజాల స్థలాన్ని కన్నబాబును అడగడంతో ఆయన మీద అభిమానంతో స్థలం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయడం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇది అంతా ఎమ్మెల్యే కన్నబాబు కృషి ఫలితమేనని ఆనందం వ్యక్తం చేశారు. కన్నబాబు మంచి వ్యక్తిత్వం గల నాయకుడిని, అలాంటి వ్యక్తిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ద్వారా మరలా సీఎంగా జగనన్నను గెలిపించిన వారమౌతామని రాజాజి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గంగారిన్, బీసీ సెల్ నాయకులు మాదబోయిన నేరేళ్ల, పెద్ద ఎత్తున సంఘ కాపరులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో ఎన్నికల కోడ్ అమలు చేయండి

### ఎంపిడిఓ కృష్ణ మోహన్ :



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మండలంలో ఎన్నికల ఆదర్శ ప్రవర్తనా నియమావళి( ఎన్నికల కోడ్) అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓ లు, సచివాలయం సిబ్బంది అంకిత భావంతో ఎన్నికల కోడ్ అమలు చేయాలని ఎటువంటి విమర్శలకు ఆస్కారం లేని విధంగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రాధాన్యతా భవనాలు రంగులు, శిలా ఫలకాలు, ప్రహరీ గోడలు, గేట్లు వంటి వాటిపై ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా రంగులు, నాయకుల ఫొటోస్ వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఈ రవి సంపన్న, ఈఓ ఆర్డీ సత్యనారయణ మూర్తి, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ,శ్రీనివాస్ , మృదుల, కనకమ్మ, వీరబాబు, రవి రాజు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి మేనిఫెస్టోతో ఇంటింటా ఆనందం

**- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** టీడీపీ-జనసేన-బిజెపి కూటమికి ఓట్లేసి గెలిపిస్తే ఆ పార్టీ మేనిఫెస్టో ప్రతి ఇంటికి ఆనందమేనని నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి అన్నారు. గురువారం సర్పవరం గ్రామంలో కూటమి ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా "పిల్లి" దంపతులు తమ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లి బాబు షష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతోమంది యువత ప్రతి ఇంట్లో కనిపిస్తున్నారని వారందరూ ఈ ఐదేళ్ల పాలనలో ఉద్యోగ ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా టీచర్ పోస్టులపై యువతకు ఆసక్తి ఉందని రాష్ట్రంలో ఎన్నో ఖాళీలు ఉన్నా ఈ ఐదేళ్లలో ఒక్క పోస్ట్ కూడా భర్తీ చేయలేదన్నారు. మిగతా శాఖల్లో కూడా భర్తీ చేయకుండా వాలంటీర్ల పోస్టు ఇచ్చి తామేదో ఐఏఎస్ పోస్టులు ఇచ్చినట్టుగా చెప్పుకుంటూ మేము లక్షల్లో ఇచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే యువత ఉపాధి లేక కూలీలుగా వెళ్తున్నారని బీఈడీ, ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి కూడా ఎలాంటి ఆదరణ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే వైసీపీలో ఉన్న అన్ని అరిష్టాలు తొలగి మళ్లీ రాష్ట్రంలోని ప్రతీ కుటుంబంలో వెలుగు వస్తుందని, అందరికి బతుకుతెరువు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. కూటమిని గెలిపించి చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన సంక్షేమ పథకాలను అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకోఆర్డినేటర్ కటకం శెట్టి ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పంతం సందీప్, కరెడ్ల గోవిందు, రంబాల వెంకటేశ్వరరావు, గంజా రాంబాబు, జంక్షన్ బాబ్జి, ఎలగా లోవరాజు, కొమిరిశెట్టి నర్సింగరావు, దొమ్మేటి వెంకట రమణ,బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల త్రిమూర్తులు గాయత్రి, గుత్తుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.కూటమి మేనిఫెస్టోతో ఇంటింటా ఆనందం..

# సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

**- అరట్లకట్టలో వైఎస్సార్ సీపీలో చేరిన కమ్మ సామాజికవర్గీయులు**
**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కన్నబాబు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** సంక్షేమ రాజ్యపాలన మళ్లీ జగనన్నతోనే సాధ్యమని కాకినాడరూరల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధితో పేదల జీవితాల్లో వెలుగునింపారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం ఆరట్లకట్ట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను కోరారు. కాగా ఈ ఎన్నికల ప్రచారంలో కమ్మసామాజిక వర్గీయులు టీడీపీ సీనియర్ నాయకులు ఎంద్రు శేషారావు, ఎంద్రు శిరీష, సేవా శివాజీ, పెనుమర్తి పట్టాభిరామయ్య, అప్పసాని గోవిందరాజులు, ముమ్మారెడ్డి రాంబాబు, ముమ్మారెడ్డి వీరబాబు తదితరులు 50 కుటుంబాలవారు తమ గృహాల్లోకి ఆహ్వానించి వైఎస్సార్సీపీలో చేరేందుకు ముందుకురాగా వారికి పార్టీకండువా కప్పి ఎమ్మెల్యే కన్నబాబు సాదరంగా ఆహ్వానించారు. చాలాకాలంగా టీడీపీలో ఉంటూ ఆపార్టీకోసం పనిచేశామని, మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలు, పేదలకోసం కాకుండా అధికారం చేజిక్కించుకోవడం కోసమే జనసేన, బీజేపీలతో పొత్తుపెట్టుకోవడం, అప్రజాస్వామికంగా విమర్శలు చేయడం నచ్చక టీడీపీని వీడామన్నారు. సీఎం జగన్, ఎమ్మెల్యే కన్నబాబు పార్టీలకతీతంగా అర్హులైనవారందరికీ సంక్షేమపథకాలు అందించడం, వేలాదిమందికి ఇళ్లస్థలాలు ఇవ్వడం, గ్రామంలో ఎన్నడూలేనివిధంగా రూ. 44 కోట్లతో అభివద్ధి, సంక్షేమంద్వారా ప్రజలకు లబ్దిచేకూర్చడంతో ఆకర్షితులమై వైఎస్సార్సీపీ చేరామని, వచ్చే ఎన్నికల్లో తమ బంధువర్గంతో కల్సి ఎన్నికల ప్రచారం చేసి, వైఎస్సార్సీపీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేస్తామని శేషారావు తదితరులు ప్రకటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ గ్రామంలో అందరినీ సమన్వయం చేసుకుని, వైఎస్సార్సీపీ కుటుంబసభ్యులందరూ ఐకమత్యంగా పార్టీగెలుపుకు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, మండలపార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, గ్రామకమిటీ అధ్యక్షుడు సోడగం సూరిబాబు, వివిధ గ్రామాలు సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రభుత్వంతో అన్ని వర్గాల అభ్యున్నతి

**- టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని టీడీపీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ అన్నారు. శుక్రవారం పంతం సందీప్ తో కల్సి వారు కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం వలసపాకలలో ఇంటింట ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేగా నానాజీ, ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌ల గెలుపు కోసం గాజుగ్లాసు గుర్తుపై ఓట్లేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి దంపతులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే టీడీపీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. నాడు టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెద్దపీట వేస్తోందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందజేయనున్నట్లు తెలిపారు. యువతకు మెగా డిఎస్సీ, జాబ్ కాలెండర్ విడుదల చేస్తామన్నారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెలకు 1వ తేదినే ఇంటి వద్దకే రూ.4వేల ఫించన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఒక ట్రాక్టర్ ఇసుక ధర రూ.5వేలు చేసిన ఘనత వైసీపీదేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగల శక్తి ఒక్క చంద్రబాబుకే ఉందని అన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, ఎంపీ అభ్యర్థి తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు వాసంశెట్టి వెంకటరమణ, చాట్ర ఇమ్మానుయేలు, వాసంశెట్టి ఆంజనేయులు, వాసంశెట్టి రాముడు, వాసంశెట్టి చిన్న వెంకటరమణ, వనుం రాంబాబు, కట్టా భీమన్న, మేడిశెట్టి శ్రీను, గెద్దాడ ఆంజనేయులు, కుడిపూడి గణేష్, వాసంశెట్టి దుర్గాప్రసాద్, పెంకే బూరియ్య, మేడిశెట్టి ఆంజనేయులు, మాసిబోయిన శివశంకర్, రవి, స్వామి, ఎంటి నూకరాజు, ద్రాక్షరపు వెంకటేశ్, చుంద్రు వెంకన్న రాయ్ చౌదరి, చీపురుపల్లి జయేంద్ర బాబు, భోగిరెడ్డి కొండబాబు, యాళ్ల పండు, పేపకాయల సత్తిబాబు, భోగిరెడ్డి గంగాధర్, పలివెల జానకీ రామయ్య, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, దూడల నారాయుడు, పులపకూర శుభ మహేష్, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, నాగం బాబులు, దొమ్మేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ అంకంపాలెం

## ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో సత్యానందరావు

**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 12.విశ్వం వాయిస్ న్యూస్.**



జగన్ అయిదేళ్ల పాలనలో అభివృద్ధి కనుమరుగు అయ్యిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంకంపాలెంలో అభివృద్ధిలో ముందుంచుతానని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. బీసీ, ఎస్సీ వర్గాల వారిని అభివృద్ధి చేసే విధంగా ఉమ్మడి ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ గూటికి సర్పంచ్ పెనుమాల సునీత



**విశ్వం వాయిస్-అమలాపురం రూరల్**
అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు శుక్రవారం కిమ్స్ మెడికల్ కాలేజీ లో తెలుగుదేశంపార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు పెనమల సునీత. ఈ సందర్భంగాచంద్రబాబు నాయడు పార్టీ కండువా వేసిపార్టీలోకిఆహ్వానించారు..సునీత మాట్లాడుతూ అభివృద్ధి అంటే చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు ముఖ్యమంత్రి చేయడం కోసం కష్టపడిపని చేస్తానన్నారుఆమె. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మధుర్,టిడిపి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు తదితరులు ఉన్నారు..

## జగన్ మాయమాటలు నమ్మి మోసపోయాం

**గద్దేనెక్కించిన మాపైనే జగన్ దాడులు దళిత ఆత్మీయ సమావేశంలో పలువురి ఆవేదన - అందరికీ అండగా వుండి కాచుకుంటా బండారు సత్యానందరావు**




**కొత్తపేట ఏప్రియల్ 12. విశ్వం వాయిస్ న్యూస్**
జగన్ మాయమాటలు నమ్మి మోసపోయామని కొత్తపేట బండారు బులిసత్యం, చంద్రవతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన దళితుల ఆత్మీయ సమావేశంలో పలువురు దళిత నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్, వైసీపీ నేతలు మాపైనే దాడులు చేయడమే కాకుండా ప్రాణాలు కూడా తీశారని తెలిపారు. మరలా దళితులకు మంచి రోజులు రావాలంటే దళితుల పంతం వైసీపీ అంతం అనే నినాదంతో రాష్ట్రంలో జగన్ ను,కొత్తపేటలో జగ్గిరెడ్డిని గద్దె దించేందుకు కంకణం కట్టుకోవాలని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు సత్యానందరావు మాట్లాడుతూ వైసీపీ నేతల వల్ల బాధితులైన దళితులందరికీ అండగా ఉండి దాచుకుంటానని భరోసా ఇచ్చారు. నేను ఎమ్మెల్యేగా చేసిన మూడుసార్లు దళితులపై ఏ విధమైన దాడులు జరగలేదని అందరికీ సమపాలన అందించానని గుర్తుచేశారు. దళిత సోదరుల కోరిక మేరకు కొత్తపేటలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేతానని, అలాగే ప్రజాభీష్టం మేరకు రావులపాలెం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేస్తానని సత్యానందరావు అన్నారు.

## దోచుకున్న డబ్బును ఎన్నికలలో పంచేందుకు కంటైనర్ లో తరలింపు

**జే బ్రాండ్ల కల్తీ మద్యం అమ్మకంతో ప్రాణాలకు ముప్పు**



**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 12. విశ్వం వాయిస్ న్యూస్.**
మద్యనిషేధం పేరుతో జగన్ లక్ష కోట్లు దోచుకున్నారని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ఆరోపించారు. దోచుకోవడం కోసమే మద్యం దుకాణాల వద్ద డిజిటల్ పేమెంట్లు లేకుండా చేశారని అన్నారు. గతంలో మద్యం ఎలుకలు తాగేశాయన్న వార్తులు కూడా దోపిడీలో భాగమే అని తెలిపారు. మద్యనిషేధం అని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పి ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. జగన్ సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరి ఉన్నారని ఇటీవల వింటున్న లిక్కర్ స్కామ్ కంటే పెద్ద స్కామ్ ఆంధ్రప్రదేశ్ లో ఉందని అన్నారు. జె బ్రాండ్ల కల్తీ మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం వల్ల అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. మద్యంలో దోచుకున్న డబ్బును ఎన్నికలలో పంచేందుకు ఇటీవల కంటైనర్ ద్వారా తరలించారని సత్యానందరావు అన్నారు. అంకంపాలెం లో జరిగిన ఈకార్యక్రమంలో కుదప కృష్ణమూర్తి, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, ముత్తాబత్తుల రాజు,కప్పల సునీల్ మొదలగువారు పాల్గొన్నారు.

## జర్నలిస్టు లింకన్ కుమారుని వివాహ వేడుకలో రుడా చైర్మన్ "రౌతు'

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**



నగరంలోని జేఎన్ రోడ్డు లో జేకే గార్డెన్స్ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సీనియర్ జర్నలిస్టు, గోధూళి పత్రికా సంపా దకులు దుమ్ముల అబ్రహం లింకన్ ద్వితీయ కుమారుడు పృథ్వి రాజ్, మాధురి వెంకట లక్ష్మీల సామాజిక వివాహ వేడుకలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు పాల్గొన్నారు. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 13 ఏప్రిల్ 2024

www.viswamvoice.com






## పొట్టిలంక తనిఖీ కేంద్రం వద్ద కోటి 40 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాధీనం

**కడియం., విశ్వంవాయిస్**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కడియం మండలం పొట్టిలంక 216వ నెంబర్ జాతీయ రహదారిపై సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద కడియం సిఐ బి తులసీదర్ ఆధ్వర్యంలో తనిఖీ బృందాలు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తుండగా బొలెరో



వాహనంలో తరలిస్తున్న విలువైన వెండి, బంగారపు వస్తువులు పట్టుబడినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డిఎస్పి ఎం అంబికా ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం రాత్రి పలు శాఖల తనిఖీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా బొలెరో వారంపై సుమారు కోటి



40 లక్షల రూపాయల విలువైన బంగారం వెండి వస్తువులు తరలిస్తుండగా గుర్తించి సమాచారాన్ని జిల్లా ఎఫ్ఎస్టి, రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి జీఎస్టీ, ఇన్కమ్ టాక్స్ అధికారులను ఘటనా స్థలానికి చేరుకొని తాసిల్దార్ బి రమాదేవి సమక్షంలో పత్రాలను పరిశీలించారు. తదుపరి విస్తరణ నిమిత్తం జిల్లా గ్రీవెన్స్ కమిటీకి తరలించి తగిన చర్యలు తీసుకోనున్నట్లు డిఎస్పి వెల్లడించారు.

## గణిత శాస్త్రంలో మూర్తికి పిహెచ్.డి అవార్డు



**రాజానగరం, ,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో డాఎం సి. హెచ్ శ్రీనివాసులు పర్యవేక్షణలో పరిశోధన చేసిన రీసెర్చ్ స్కాలర్ డి.వి.ఎస్.ఎస్. ఆర్. మూర్తి కి వైస్ ఛాన్సలర్ కె పద్మరాజు పిహెచ్.డీ ప్రదానం చేశారు. " కెల్లర్ బాక్స్ పద్ధతి ఉపయోగించి రసాయనక ప్రతిచర్యలతో వివిధ రకములైన ఐదు నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ పై సంఖ్యాత్మక విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర విభాగాధిపతి డా టి హైమావతి మాట్లాడుతూ ఈ పరిశోధన వలన వివిధ పారిశ్రామిక, ఇంజనీరింగ్ రంగాలలో ఉపయోగించే నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ ప్రసరణ వలన హీట్ అండ్ మాస్ ట్రాన్ఫర్ ఏ విధంగా జరుగుతుందో తెలుస్తుందన్నారు. రీసెర్చ్ సూపర్ వైజర్ డాఎం సి. హెచ్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పరిశోధనలో ఉపయోగించే నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ ప్రస్తుతం వైద్య విభాగంలో క్యాన్సర్ కణాలను నిర్ధారించడానికి మరియు మూత్రపిండాలలో రోగ నిర్ధారణకు మొదలగు విభాగాల్లో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధాకర్, ఆర్ అండ్ డి విభాగాధిపతి రమణేశ్వరి, ప్రిన్సిపాల్ విజయనిర్మల, పి వెంకటేశ్వరరావు, జి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారం బిఎస్పితో సాధ్యం..

### బిస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి స్పష్టీకరణ

### బీఎస్పీ తూర్పు,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల సమావేశం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఈ రాష్ట్రంలో బహుజనులు అధికారంలోకి వస్తేనే బహుజనుల సమస్యలు పరిష్కారమవుతాయని బిస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి స్పష్టం చేసారు. ఇప్పటివరకు రెండు కులాలు, రెండు కుటుంబ పార్టీలు ఈ రాష్ట్రాన్ని పాలిస్తూ వచ్చాయని ఆయన గుర్తుచేస్తూ,ఈవిధానం మారాల్సిన అవసరం ఉందన్నారు.స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) తూర్పుగోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల నాయకుల,ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల ముఖ్య సమావేశం జరిగింది. జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మీడియాతో మాట్లాడుతూ ఒక బిసి గానీ, ఒక ఎస్సీ గానీ ముఖ్యమంత్రి కావాలంటే అది బీఎస్పీ వల్లే సాధ్యమన్నారు. మొత్తం 175అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నామని పరంజ్యోతి, పేర్కొంటూ అధికారం తమకు అప్పగిస్తే బహుజనుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇన్నాళ్లూ పాలకులుగా ఉన్నవాళ్లు సంక్షేమ పథకాల పేరిట మనం ఎదగకుండా చేసి, సరైన ఇల్లు వసతి కరువయ్యేలా చేశారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించి అలాంటి వారికీ గుణపాఠం చెప్పి బీఎస్పీకి అధికారం అప్పగించాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగం ద్వారా మనకు వచ్చిన హక్కులను అలాగే రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి బీఎస్పీకి అధికారం ఇవ్వాలని ఆయన కోరారు. తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరుతూ పరిచయం చేసారు.కాగా సమావేశం లో రాష్ట్ర కో ఆర్డినేటర్లు పూర్ణచంద్రరావు,నిడదవోలు అభ్యర్థి గుమ్మాపు



చిత్రసేను,రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి పి గణేశ్వరరావు, పి గన్నవరం అభ్యర్థి కె సత్యం, అమలాపురం అభ్యర్థి యాళ్ల దొరబాబు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి కే నరసింహమూర్తి, కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎం సుబ్రహ్మణ్యం, కోనసీమ జిల్లా అధ్యక్షులు ఎం మోషే,రాజమండ్రి రూరల్ అభ్యర్థి కొండపల్లి సూరిబాబు, నాయకులు బత్తుల లక్ష్మణరావు, ఐ రాంబాబు,భవాని, జిప్రసాద్, టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గత పదేళ్లుగా వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుని దేశాన్ని దెబ్బతీస్తున్నారని, దేశం చాలా ప్రమాదకర స్థితిలో ఉందని, ఇంకా ప్రమాదంలోకి నెట్టబడే పరిస్థితులు నెలకొన్నాయని వక్తలు పేర్కొంటూ, అందుకే ఈ ఎన్నికలు అంత్యంత కీలకమైనవని పేర్కున్నారు. డా అంబేద్కర్ కారణంగానే మనకు రిజర్వేషన్లు వచ్చాయని, వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.తొలుత అంబెడ్కర్, పూలే, కాన్షిరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు ర్పించారు.



## 16న రాజమండ్రిలో సీఎం బస్సు యాత్ర

### రోడ్డు మ్యాప్ సిద్ధం..

### పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయండి

### రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాష్ట్ర ముఖ్యమైన వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 16న రాజమండ్రి రానున్నట్టు రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎంపీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జులు, అబ్జర్వర్స్ తో నిర్వహించిన సమావేశానికి నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ భరత్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రను దిగ్విజయం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులందరిపైనా ఉందన్నారు. ఈ నెల 16వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం జగనన్న బస్సు యాత్ర నగరంలోనికి ప్రవేశిస్తుందని తెలిపారు. కాతేరు నుంచి గ్యామన్ బ్రిడ్జి మీదుగా మల్లయ్యపేట, ఏపీ పేపర్ మిల్స్, సీతంపేట, కంబాల చెరువు, జాంపేట, అజాద్ చౌక్, చర్చి పేట, అప్సరా థియేటర్, అన్నపూర్ణా థియేటర్ డౌన్, సాయికృష్ణ థియేటర్ మీదుగా డీలక్స్ సెంటర్, కోటిపల్లి బస్టాండ్ వరకూ కొనసాగుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున సీఎం జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికి అక్కడ నుంచి ఆయన రోడ్డు షో ముగిసే వరకూ పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, పార్టీ అభిమానులు, నగర ప్రజలు అన్ని వార్డుల నుండి తరలివచ్చేలా ఆయా వార్డు ఇన్చార్జులు కృషి చేయాలన్నారు. పర్యటన ఏర్పాట్లపై ఈ సమావేశంలో ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు తదితరులు వార్డు ఇన్చార్జులతో సమీక్షించారు. రోజు రోజుకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ గణనీయంగా పెరుగుతుండటంతో ప్రతిపక్ష టీడీపీలో ఫ్రస్టేషన్ కనిపిస్తోందన్నారు. భారీ నుండి అతి భారీ మెజారిటీతో రాజమండ్రి సిటీలో ఎంపీ భరత్ ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. అయితే ఎన్నికలు ముగిసే వరకూ ప్రతీ ఒక్క పార్టీ కార్యకర్త అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. గెలవడం తధ్యమని, కానీ అత్యధిక మెజారిటీ కోసం సుశిక్షితులైన సైనికుల మాదిరిగా కష్టపడాలన్నారు. ప్రతీ వార్డు ఇన్చార్జి ఈ దిశగా ప్రతిష్టాత్మకంగా శ్రమించాలని రౌతు, అడపా పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నందెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ భరత్ రామ్‌కు మహిళలు నీరాజనాలు



### జగనన్న అంటే ఒక భరోసా!

### టీడీపీ వాళ్ళకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

### గత పది సంవత్సరాలుగా రాజమండ్రి నగరాన్ని నిర్లక్ష్యం చేశారు..

### రాజమండ్రి 39వ వార్డు పర్యటనలో ఎంపీ భరత్..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా అని రాజమండ్రి ఎంపీ, సిటీ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని 39వ వార్డు లింగంపేట వినాయకుని ఆలయం వద్ద నుంచి నిర్వహించిన వార్డు పర్యటనలో ఆయన పాల్గొన్నారు. వీధి వీధికీ, ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగారు. వార్డులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. వార్డు పర్యటనకు వచ్చిన ఎంపీకి మహిళలు నీరాజనాలు పలికారు. హారతులిచ్చి, నుదుట విజయ తిలకం దిద్ది తమ మద్దతు ప్రకటించారు. కొన్ని వీధుల్లో అయితే పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపాయన్నారు. పేదల జీవన ప్రమాణం మెరుగుపడిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కలలు కన్న సమ సమాజ స్థాపన దిశగా జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తోందని చెప్పారు. నిరుపేదల సొంతింటి కల సాకారానికి సీఎం రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ళ పట్టాలిచ్చారని తెలిపారు. రాజమండ్రిలో మొత్తం 40 వేల కుటుంబాలకు పైగా ఇళ్ళ పట్టాలిస్తే..చూసి సహించలేక టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఫేక్ పట్టాలంటున్నారని, అటువంటి ఖర్మ మాకు లేదన్నారు. ఇటువంటి ఆరోపణలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అటువంటి గుణం టీడీపీకే ఉందన్నారు. టీడీపీ చంద్రబాబు రైతులకు రుణమాఫీ చేస్తానని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని, నిరుద్యోగ సమస్య తీరుస్తానని, నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేశాడన్నారు. మళ్ళా ఇప్పుడు ప్రజలను మోసగించేందుకు ప్రజాకర్షిత కొత్త స్కీమ్ లతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. అసలు ప్రజలను ఓటు అడిగే హక్కు టీడీపీకి లేదన్నారు. ఈ అయిదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధితో గర్వంగా ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలు తామేమి అభివృద్ధి చేశారో చెప్పడానికి ఏమీ లేక వైసీపీ ప్రభుత్వంపై లేనిపోని బురద జల్లి..ప్రజలలో అపోహలు కల్గించడానికి నానా పాట్లు పడుతున్నారని అన్నారు. రాజమండ్రి విషయానికే వస్తే 2014లో టీడీపీ ఎంపీగా మురళీమోహన్ గెలిచిన తరువాత మళ్ళా ప్రజలకు ముఖం చూపించలేదన్నారు. రాజమండ్రి నగరానికి చేసిందేమీ లేదన్నారు. ఆ తరువాత 2019 ఎన్నికలలో సిటీ టీడీపీ ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి భవానీ ప్రజలను మభ్యపరిచి ఓట్లు వేయించుకుని, తీరా గెలిచాక ప్రజలకు ముఖమే చూపించడమే మానేశారని, ఆమె కూడా రాజమండ్రి నగరానికి చేసింది ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని లేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే భవానీ భర్త ప్రజల వద్దకు ఓట్ల కోసం రకరకాల హామీలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆదిరెడ్డి కుటుంబం నుంచి ఒకరు మేయర్‌గా, మరొకరు ఎమ్మెల్సీగా, ఇంకొకరు ఎమ్మెల్యేగా మొత్తం 16 సంవత్సరాల పాటు రాజకీయ పదవులు పొంది రాజమండ్రి నగరానికి ఏమి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఆదిరెడ్డి కుటుంబాన్ని నమ్మే పరిస్థితులలో జనం లేరన్నారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దానని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మరింత అభివృద్ధి చేసి 'విశ్వ నగరం'గా ప్రపంచ పటంలో ఒక ప్రత్యేక స్థానం వచ్చేలా కృషి చేస్తానన్నారు. నేను చేసిన అభివృద్ధి చూసి నగర వాసులు అభినందించడం చాలా సంతోషంగా ఉంటోందన్నారు. ఎక్కడకు వెళ్ళినా ప్రజలు..ముఖ్యంగా మహిళలు హారతులిచ్చి, అన్నా నువ్వు తప్పక గెలుస్తావు అంటూ ప్రేమాభిమానాలతో సొంత తోడబుట్టువులు మాదిరిగా నుదుటన తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్నారని ఎంపీ భరత్ అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఇంతకన్నా ఆనందం, సంతృప్తి ఇంకేమి కావాలన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి లంకా ప్రసాద్, ఆ వార్డు ప్రముఖులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు ఎంపీ భరత్ వెంట ప్రచారంలో పాల్గొన్నారు.



# చంద్రబాబుపై విశ్వరూప్ ఫైర్

## - ఒక్కరూపాయిఅవినీతి చేసినట్లు నిరోపిస్తే రాజకీయ నుండి తప్పుకుంటా-మంత్రి విశ్వరూప్

## -అమలాపురంలో పార్టీల మధ్య కంటే పినిపే విశ్వరూప్ కేరక్టర్‌కు,ఆనందరావుకేరక్టర్ కు మధ్య పోరాటం ఈ ఎన్నికల

**విశ్వం వాయిస్-అమలాపురం రూరల్**

ఎన్నికలు ప్రచారం లో భాగంగా గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం వద్ద ఉమ్మడి కూటమి లో భాగంగా తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇద్దరు నాయకులు కలిసి ప్రజా గళం సభ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మంత్రి విశ్వరూప్ పై కొన్ని అవినీతి ఆరోపణలు చేయడం అమలాపురం లో కలకలం రేగింది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాట్లాలను మంత్రి విశ్వరూప్ ఖండించారు .ఈ సందర్భంగా అమలాపురంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించినట్లు మెడికల్ కళాశాల భూముల కొనుగోలులో నేను ఒక్క రూపాయి తీసుకున్నట్లు రుజువు చేస్తే పోటీ నుండి విరమించుకుంటా అంతేకాకుండా రాజకీయాల నుండి తప్పుకుంటా మంత్రి విశ్వరూప్ సవాల్ విసిరారు.మున్సిపల్ బిల్డింగ్స్ నిర్మాణం టెండర్స్ పిలిచి నిర్మిస్తారు.కార్యకర్తలకు ఇవ్వడం కుదరదని చంద్రబాబు ఆరోపణల అర్ధ రహితంగా మాట్లాడటం తగదు అన్నారు విశ్వరూప్.నేను చంద్ర బాబు నాయుడు పై వ్యక్తిగత విమర్శలు ఎపుడూ చెయ్యలేదు .

సిద్ధాంత పరంగా విమర్శించుకోవాలి కాని వ్యక్తిగత విమర్శలు తగదు.ముఖ్యమంత్రి జగన్ ను దుర్మార్గుడు అని సంబోధించడం చంద్రబాబు విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

కోనసీమ అల్లర్ల లో ఉన్న వారు ఇపుడు ఏ పార్టీలో ఉన్నారో చంద్రబాబు ఆత్మవిమర్శన చూసుకోవాలి.వాళ్ళు కి ఏ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందో ప్రజలకి తెలుసన్నారు.కింద్ర స్థాయి వ్యక్తులు రాసిచ్చిన స్క్రిప్ట్ ను తెలుసుకోకుండా చంద్రబాబు చదవడం ఏంటని,నియోజకవర్గంలో ఎవరిపైన అవినీతి ఆరోపణలు ఉన్నాయో అనేది చంద్రబాబు కు తెలియదా అంటూ చంద్రబాబు ను ప్రశ్నించారు మంత్రి విశ్వరూప్.నెను 2004 నుండి మంత్రి గా ఉన్నానని ఎప్పుడూ ఎవరి వద్ద అయిన ఒక రూపాయల తీసుకున్నట్లు నిరోపిస్తేశాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చంద్రబాబు మీద సవాల్ విసిరారు మంత్రి విశ్వరూప్.నా ఇల్లు తగలబెట్టినా నేను ఎవరిపైనా ఆరోపణలు చెయ్యలేదు.ఇద్దరు వ్యక్తులు చేసిన పనికి కోనసీమలో ఉన్న ప్రజలను అందర్నీ అనటం సరికాదని కోనసీమ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఉంటారని,జిల్లా కు అంబేద్కర్ పేరు పెట్టిన అంత మాత్రాన ఇల్లు తెగలబెట్టే అంత మూరు?లు కాదన్నారు కోనసీమ ప్రజలు .నా ఇల్లు అంటించిన కూడా నేను ఎవరి పైన ఆరోపణ చేసిన సంఘటనలే లేదని అవసరమైతే రికార్డు కూడా చెక్ చేసుకోవచ్చని మంత్రి వివరించారు. పోలీసులు దర్యాప్తు చేశారు.గాని ఎవపైన ఎప్పుడూ ఆరోపణలు చేయలేదని ,నెను చంద్రబాబు పై సిద్దాంతా పరంగా ఆరోపణలు చేయాలంటే గంటల,గంటలు చేయగలనని ఆగ్రహం వ్యక్తం చేశారు విశ్వరూప్.చంద్రబాబు నన్ను వైరస్ తో పోల్చారని ,విశ్వరూప్ మంచి వైరస్ వంటి వాడు కోనసీమ కు మంచిచేశాను.కానిఅపకారంఎప్పుడూచెయ్యలేదన్నారు.కూటమి పెట్టె మీటింగ్ కు జనాలు రాకపోవడంతో లేనిపోని ఆరోపణలు చేయడమే పనిగా కూటమి వారు పెట్టుకున్నారు.ప్రజల్లో అపారమైన నాపై నమ్మకం ఉందని, అమలాపురం నియోజకవర్గంలో మళ్ళీ విశ్వరూప్ గెలిస్తాడు అని దానికి



ప్రత్యక్ష సాక్ష్యం ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టడమేనని తెలియజేశారు.మే 13 తేదిన ప్రజలే అన్నిటికీ సమాదనం చెపుతారని,మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని మంత్రి తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలో ఈ ఎన్నికలుఅమలాపురంలో పార్టీల మధ్య కంటే పినిపే విశ్వరూప్ కేరక్టర్ కుఆనందరావుకేరక్టర్ కు మధ్య పోరాటం అన్నారు మంత్రి విశ్వరూప్.ఏది ఏమైనా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు పై, విశ్వరూప్ ఘాటు సమాధానమే ఇచ్చారని చెప్పాలి.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జనసేన-తెలుగుదేశం - బీజేపీ త్రిశూల వ్యూహం

### బొబ్బిలంక ఎన్నికలప్రచారంలో తోటపవన్ కుమార్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలోరానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన ,తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరచిన ఉమ్మడి అభ్యర్ధి బత్తుల బలరామకృష్ణ ను అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్ధించిన బత్తుల కుమార్తె, జనసేన పార్టీ యువజన నాయకులు తోట పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాణిక్యంబ తన చదివిన చదువుకు నిలువెత్తు నిదర్శనంలిప్రైవేట్ కాలేజి కి పోటీగా ప్రభుత్వ కాలేజి

**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 12. విశ్వం వాయిస్ న్యూస్**



డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ప్రైవేట్ కళాశాల విద్యకు దీటుగా రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చదివిన విద్యార్థి ద్వారంపూడి హేమ మాణిక్యాంబ ఎమ్.పి.సి గ్రూపు నందు 1000/972 సాధించిన విద్యార్థినికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని ద్వారంపూడి హేమ ను అమ్మాయి తల్లిదండ్రులు చదివినట్లు మిగతా విద్యార్థులు తల్లితండ్రులు వాళ్ల పిల్లలు భవిష్యత్తు పై శ్రద్ధ కలిగి ఉన్నట్లయితే ప్రతి విద్యార్థి ప్రైవేట్ కాలేజీలకు దీటుగా ఏమాత్రం కూడా తక్కువ కాకుండా ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగాలు చేస్తున్న ప్రతి ఉద్యోగి బాధ్యత కలిగి పిల్లలకు విద్యాబోధన చేయటానికి రాత్రి పగలు కష్టపడి పిల్లలను భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో కావలసిన సాధన నేర్పించడానికి కృషి చేస్తారని నేడు గర్వంగా చెప్పుకునేలా ద్వార%శీ%పూడి హేమ మాణిక్యంబ తన చదివిన చదువుకు నిలువెత్తు నిదర్శనం గా తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెచ్చి గర్వంగా ప్రభుత్వ కాలేజ్ లో చదువుతున్నానని చెప్పుకునే విధంగా కుమార్తె నిలబడిందని ఆయన అన్నారు కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రానున్న ఎన్నికల్లో గెలుపు కూటమిదే

### - ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది కూటమేనని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపడుతుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీను, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సదరు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరిని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో పాటు రాజమండ్రి అభివృద్ధికి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతో ముద్రించిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు అందచేసి వివరించారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏనాడో బాటలు వేసిందని, జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా కష్టాలు పడ్డారన్నారు. ఆ కష్టాలన్నీ తొలగిపోవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. దాని కోసం ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నగరంలో చేసిన సుందరీకరణను అభివృద్ధి అని చెప్పుకుంటూ వైకాపా అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రజలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే శాశ్వతంగా నిలిచి ఉండాలి కానీ గాలి వానకు కొట్టుకుపోకూడదన్నారు. మంచి చేసేది ఎవరు... చెడు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి అధికారం ఇచ్చి వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం

### - హక్కుల కోసం గొంతెత్తిన స్వరం - డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చిన

### - జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ అంబేద్కర్ సెంటర్ నందు జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ నెల 14న జరిగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి పార్టీలకతీతంగా దళిత నాయకులకు, మేధావులకు,విద్యా వంతులకు, అంబేద్కర్ యూత్ సంఘాలకు, యువకులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బొబ్బిల్లంక బ్రిడ్జి వద్ద నుండి సీతానగరం మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వెంకట రమణ అన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఎయిమ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర అడిషనల్ డిజిపి పి వి సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మొదట బొబ్బిల్లంక నందు ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. అలాగే ఈ ర్యాలీలో జిల్లా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్ కుమార్ మరియు ఎక్స్ ఆర్మీ మరియు సీనియర్ దళిత నాయకులు దాసి వెంకటరావు పాల్గొంటున్నారని అన్నారు. ఈ ర్యాలీలో భాగంగా సీతానగరం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సీతానగరం మండల కేంద్రం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి పుట్టినరోజు వేడుకను జరపడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా,మండల వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ యువజన సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. జయంతి ర్యాలీ వేడుక మాల మహానాడు అధ్యక్షుడు మరియు ఎక్స్ ఆర్మీ దాసి



వెంకటరావు అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు బొబ్బిల్లంక బ్రిడ్జి వద్దకు దళిత సోదరులంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం మధ్యాహ్నం అంబేద్కర్ సెంటర్ నందు భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని వెంకటరమణ అన్నారు. అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం,దురహంకారంపై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అందరి బాధ్యతని అన్నారు. 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో తల్లిదండ్రులు రాంజీ మలోజీ సాక్పాల్,భీమాబాయ్‌లకు జన్మించారని పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ రని ఆయన చదువుకోవాలన్నా మంచినీళ్ళు తాగాలన్నా కులమే అడ్డుగా నిలబడేదని ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ సమాజంలో వర్ణ, వర్గభేదాలు ఉండొద్దని రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా రూపొందించి ఎందరికో ఆరాధ్యుడయ్యారని రమణ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడని అన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ రని ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ప్రకారం వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో,రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడని అంబేద్కర్ విభిన్న అంశాలపై ఎంతో విస్తృతంగా రచనలు చేశారని ప్రజాస్వామ్యం, అంటరానితనం, కుల నిర్మూలన, మతమార్పిడి, బౌద్ధమతం, హిందూమతంలోని చిక్కుముడులు, ఆర్థిక సంస్కరణలు-దళితులు,భారతదేశ చరిత్ర మొదలైన వాటిపై ఆయన రచనలు ఎంతో ప్రఖ్యాతి చెందాయని అంబేద్కర్ భారతీయ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం జీవితాంతం కృషి చేశారని అన్నారు. బాబాసాహెబ్ తన జీవిత కాలంలో 527 ప్రసంగాలు చేసారని ప్రతి ప్రసంగం అత్యంత ప్రభావితం చేయగలిగినవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముగ్గళ్ళ గ్రామ అంబేద్కర్ యూత్ యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా టీడీపీ

### - మీడియా సమావేశంలో బుడ్డిగ రాధా, చాపల చిన్ని రాజు,రాజేష్ కన్నా



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

కనీస రాజకీయ అనుభవం లేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, ఆ పార్టీ నాయకుడు పాలిక శ్రీను జాలిమ్ ఫౌడర్ వంటి మేకప్ మాటలు మాట్లాడుతున్నారని టీడీపీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు రాజేష్ కన్నా ఎద్దేవా చేశారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డిగ రాధా మాట్లాడుతూ అడపా శ్రీహరికి రాజకీయ అనుభవం తక్కువన్నారు.మా నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు 70 వేలకు పైగా మెజార్టీ వస్తుందని తాము ధీమాగా చెబుతుంటే, వారి నాయకుడు మార్గాని భరత్ రామ్‌కు ఈ ఎన్నికల్లో 30 వేలు మెజార్టీ మాత్రమే వస్తుందని చెప్పడంలో మార్గాని భరత్ రామ్ ఓటమిని ఒప్పుకుంటున్నారని అన్నారు. కేవలం వెయ్యి మందితో మంజీర కన్వెషన్ హాల్లో సమావేశం నిర్వహించి చంకలు బాదుకుంటున్నారని, తాము ఇటీవల మోరంపూడి జంక్షన్ సమీపంలోని జెమినీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎన్నికల శంఖారావానికి సుమారు 15000 వేల మంది వచ్చారని గుర్తు చేశారు. ఇలాంటి సమావేశాలు తాము చాలానే నిర్వహించామన్నారు.

వైకాపా వారికి ముసళ్ల పండుగ ముందుందన్నారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వైకాపా వారు అసలు ఏం చేశారో వారికైనా తెలుసా అని ప్రశ్నించారు. సుందరీకరణ వేరు...

అభివృద్ధి వేరన్న సంగతి గ్రహించాలని సూచించారు. అభివృద్ధి అంటే చాలా స్ట్రాంగ్‌గా ఉండాలి కానీ పెళ్లి కూతురికి మేకప్ వేసినట్టు కాదన్నారు. మార్గాని భరత్ రామ్ నగరంలోని చేసిందంతా పెళ్లి కూతురుకి అలంకరణ లాంటిదని, ఒక్క వాష్‌లో మొత్తం పోతుందన్నారు.కంబాలచెరువు, ఆనం కళా కేంద్రం, గోదావరి గట్టు, రాళ్ళబండి పురావస్తు మ్యూజియం, పుష్కరాల రేవు, కరకట్ట, మున్సిపల్ కాంప్లెక్స్ ఇలా అన్నీ తమ టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి అని గుర్తు చేశారు. వైకాపా వారయితే నగరంలో దోమలు, రోడ్లపై పశువులు, చెత్తా చెదారం, పందులు వంటివి బాగా అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. పెరిగిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు రోడ్లు విస్తరించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోయారని మండిపడ్డారు.

తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో హీరోగా ఉన్న పాలిక శ్రీను వైకాపాలోకి వెళ్లిన తరువాత జీరో అయ్యారన్నారు. ఆయనే కాకుండా టీడీపీ వెళ్లిన వారి పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై విమర్శలు చేయడమే ఒక పనిగా పెట్టుకున్నారన్నారు. జైలుకి వెళ్లిన వారంతా దొంగలే అయితే మరి జైలుకి వెళ్లి వచ్చిన నువ్వూ కూడా దొంగవేనా అంటూ పాలిక శ్రీనుని ప్రశ్నించారు బుడ్డిగ రాధా. ప్రజలంతా వైకాపాకు చాలా వ్యతిరేకంగా ఉన్నారని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తుందని, రాజమహేంద్రవరం సిటీలో ఆదిరెడ్డి శ్రీనివాస్ 70 వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని, దాన్ని ఎవరూ ఆపలేరన్నారు. మరొక్కసారి ఆదిరెడ్డి కుటుంబం జోలికి వచ్చినా... వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఖబడ్దార్ సహించేది లేదని హెచ్చరించారు. జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు రాజేష్ కన్నా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అంతటి గాల్లో కూడా ఇక్కడ తెలుగుదేశం పార్టీ విజయం సాధించిదని గుర్తు చేశారు.

అయితే ఆనాటి ఎన్నికల్లో జనసేన పార్టీకి ఉన్న ఓటింగ్ శాతం ఈ సారి బాగా పెరిగిందన్నారు. నగరంలో సురక్షితమైన మంచినీటి కోసం ప్రజలు చాలా ఆశగా ఎదురు చూస్తున్నారని, బ్రిటీష్ కాలం నాటి మంచినీటి శుద్ధి పద్ధతినే కొనసాగించడం సరికాదని, గోదావరిలో ఇన్ టేక్ పాయింట్ మార్పు చేయాలన్నారు. సురక్షిత మంచి కోసం కేంద్రం 100 కోట్లు కేటాయించిందని, రాష్ట్ర వాటాగా 38 కోట్లు మంజూరు చేస్తే కేంద్రం ఆ నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆ నిధులతో గోదావరిలో ఇన్ టేక్ పాయింట్ మార్పు చేసి ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయొచ్చన్నారు.

ఎంపీ మార్గాని భరత్ రామ్ తన నిధులను ఖర్చు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. అటువంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఏం చేస్తాడని ప్రశ్నించారు. సుందరీకరణ చేసి అభివృద్ధి చేశామంటూ వైకాపా వారు నగరంలో చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని సూచించారు. మీడియా సమావేశంలో టీడీపీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, జనసేన పార్టీ 8వ డివిజన్ ఇన్‌ఛార్జ్ అక్కిరెడ్డి ప్రసాద్, బీజేపీ నాయకులు అధికారి లక్ష్మి పాల్గొన్నారు.

## ఇది సైద్ధాంతిక పోరాటం !

### రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, బహుళత్వ పరిరక్షణే లక్ష్యం

### తమిళనాడు ఎన్నికల సభలో రాహుల్ గాంధీ

: భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, బహుళత్వాన్ని పరిరక్షించేందుకు ఇండియా బ్లాక్, బిజెపి మధ్య జరిగే సైద్ధాంతిక పోరాటమే ఈసారి లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ పోరులో ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడులోని పాళయంకుట్టిలో శుక్రవారం నిర్వహించిన మొదటి ఎన్నికల సభలో రాహుల్ ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఇండియా బ్లాక్ పోరాడుతోందని, బిజెపి కూటమి, ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు మద్దతునిస్తోందన్నారు. వివిధ భాషలు, సంస్కృతులతో వైవిధ్యభరితమైన దేశంగా భారత్‌ను ఇండియా బ్లాక్ భావిస్తుంటే, బిజెపి మాత్రం ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే నేత అన్న నినాదాన్ని ప్రచారం చేస్తోందన్నారు. ఇండియా బ్లాక్‌కు సంబంధించి అందరూ సమానమేనన్నారు. దానికోసమే సైద్ధాంతిక పోరాటం కొనసాగుతోందన్నారు.

ఈ తరహాలోనే, తమిళ భాషపై, తమిళ సంస్కృతిపై, వారి ఆచారాలు, సాంప్రదాయాలపై నిరంతరంగా దాడులు జరుగుతున్నాయన్నారు. తమిళం, బెంగాలీ, ఇలా అన్ని భారతీయ భాషలు కలిస్తేనే మన భారతదేశమన్నారు. మన ఆచారాలు, సంస్కృతులు, సాంప్రదాయాలు, చరిత్ర అన్నీ పవిత్రమైనవేనన్నారు.

కేవలం 21మంది భారతీయులకు 16లక్షల కోట్ల రుణాలు ఇచ్చారని, వాటన్నింటినీ ప్రధాని మోడీ సంతోషంగా రద్దు చేసేశారని రాహుల్ విమర్శించారు. దేశ రైతాంగానికి ఇచ్చిన పంట రుణాలను మాఫీ చేయడానికి తిరస్కరిస్తున్నారని విమర్శించారు. రైతులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన జరుపుతున్నారని, పంట నష్టాలను భరించలేక ప్రతి రోజూ 30మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు. అయినా మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కేవలం ఇద్దరు ముగ్గురు బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రభుత్వ కాంట్రాక్టులు, ఇతర ప్రయోజనాలను కట్టబెడుతున్నారని విమర్శించారు.



ఇడి, సిబిఐ, ఐటిలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తూ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారని రాహుల్ విమర్శించారు. కేవలం ఎన్నికలు రెండు మాసాల్లో జరగనుండగా కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేశారన్నారు. భారత రాజ్యాంగాన్నే మార్చేస్తామని బిజెపి ఎంపీలు బహిరంగంగానే బెదిరిస్తున్నారన్నారు. ఒకప్పుడు ప్రజాస్వామ్యానికి దిక్సూచీలా యావత్ ప్రపంచం కీర్తించిన భారతదేశంలో ఇప్పుడు ప్రజాస్వామ్యం ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్రం నుండి వరద సాయం కోసం తమిళనాడు పదే పదే అభ్యర్థించినా కేంద్రం తిరస్కరిస్తూ వస్తోందన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోపై బిజెపి చేసిన విమర్శలను రాహుల్ తీవ్రంగా నిరసించారు. తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వస్తే పూర్తిగా అమలు చేసేందుకు కట్టుబడి వున్నామన్నారు. తూత్తుకుడి ఎంపి, నియోజకవర్గ అభ్యర్థి కనిమొళి మాట్లాడుతూ, అందరినీ కలుపుకునిపోయే, ప్రజాస్వామ్యం, సమానత్వం కలిగిన సమాజాన్ని డిఎంకె విశ్వసిస్తుందని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దాన్నే తాము చూడగలిగామన్నారు. ఎన్నికల ప్రచార గీతాలు కలిగిన సిడిని రాహుల్ ఆవిష్కరించగా, కనిమొళి దాన్ని అందుకున్నారు.

## ఈ అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే..

- రానున్న అయిదేళ్లలో అద్భుతాలు చూపిస్తా
- రాజమండ్రిని విశ్వ నగరంగా మారుస్తా
- రాజమండ్రి 38వ వార్డులో పర్యటించిన ఎంపీ భరత్..



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక :**
రాజమండ్రి నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధితో పరుగులు పెట్టిస్తానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం రాత్రి నగరంలోని 38వ వార్డు వీరభద్రపురం కోదండ రామాలయం వద్ద నుంచి నిర్వహించిన వార్డు పర్యటనలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నగరంలో జరిగిన అభివృద్ధి ఎలా ఉందని ప్రశ్నించారు. చాలా బాగా చేశారు.. మీరు తప్పకుండా ఎమ్మెల్యే అవ్వాలని ఆ వార్డు ప్రజలు ముక్త కంఠంతో ఎంపీని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న అన్ని సమస్యలు నేనే దగ్గరుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ నేతల కారణంగా రాజమండ్రి అభివృద్ధి వెనుకబడిందని, గత ఎంపీ మురళీమోహన్, ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ నగరాభివృద్ధిపై ఎటువంటి దృష్టి సారించలేదన్నారు. కనీసం ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. ఎంపీగా నేను రాజమండ్రి నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశానో చూడండని అన్నారు. ఈ అభివృద్ధి ఆగకుండా మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించమని అభ్యర్థించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తానని, 24 గంటలూ మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకుంటానని, గోదావరి ఘాట్లను అనుసంధానం చేయడంతో పాటు, హైదరాబాదు టాంక్ బండ్ కంటే అద్భుతంగా గోదావరి బండ్ ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ తో పాటు 38వ వార్డు ఇన్చార్జి అరిగెల బాబు, ఉదయ్ రాణా, వెంకటేష్, వార్డు ప్రముఖులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెత్తందార్ల రాజకీయాలకు స్వస్తి పలికిన సియం జగన్

- యాదల స్టాలిన్



**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక:**
గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు పెత్తందార్లతో నడిపే రాజకీయాలకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి చరమగీతం పాడారని అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దిశగా చర్యలు తీసుకున్నారని కడియం మండల వైయస్సార్ సిపి అధ్యక్షుడు జేగురుపాడు గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు.కొద్ది రోజుల క్రితం రాజమహేంద్రవరం రూరల్ వైయస్సార్ సిపి అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ స్వచ్ఛత మన భాధ్యత కార్యక్రమం చేపట్టి పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెత్త మంత్రి అని హేళనగా విమర్శించిన సంగతి అందరికి తెలిసిందేనని, గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గ ఎం.ఎల్ .ఎ గా ఉన్నా ఏనాడు పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకోకుండా అవహేళనగా మాట్లాడిన ఎమ్మెల్యే అదే స్వచ్ఛత కార్యక్రమం లో చీపురు పట్టడం ఎమ్మెల్యే ఎన్నికల స్టంట్ చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఎవరు కష్టం లో ఉన్నా బుచ్చయ్య చౌదరి ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు.
అగ్రవర్ణాల వారి కష్టసుఖాల్లో మాత్రమే గోరంట్ల పాలుపంచుకుంటారని స్టాలిన్ అన్నారు ఎన్నికల్లో మాత్రమే కనిపించే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎన్నుకున్న నాయకుడు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉన్నపుడే ప్రజలు విశ్వశిస్తారని తెలిపారు

## వాలంటీర్ల రాజీనామా..!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన రౌతులపూడి వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. స్థానిక గ్రామ సచివాలయం 1, సచివాలయం 2 వాలంటీర్లు మొత్తం 50 మంది కలసి సచివాలయం కార్యదర్శి జట్లా సౌమిత్రికి వారి రాజీనామా పత్రాలును వాలంటీర్లు శుక్రవారం సమర్పించారు. తదనంతరం తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాకు గల అసలు కారణాలను కోళ్ల విజయదుర్గ మీడియాకు వివరించారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ఘాటుగా విమర్శించారు. నీ కపటపు మాటలను మేము నమ్మం బాబు ... నువ్వు మాకు పసుపు, కుంకాలు రాసి నమ్మిద్దాం అనుకున్నావా ..? నువ్వు వాలంటీర్లకూ రూ. 10,000 చేస్తానన్న బూటకపు వాగ్దానాలను మేము నమ్మే స్థితిలో లేము అని గట్టిగా సమాధానం ఇచ్చారు. నిన్ను నమ్మం బాబు అని వాలంటీర్లు అందరూ కలిపి నినాదాలు చేసారు. మరొక్క సారి జగన్ అన్నను సీఎంగా చేయడానికి మేము అంతా సిద్ధం... మరొక్క సారి నువ్వు ఓడిపోవడానికి సిద్ధంగా వుండు బాబు... అని చంద్రబాబు పరోక్షంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో జనసేన పార్టీలో చేరిన అంబేద్కర్ యూత్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం నల్లగొండ, సింగవరం గ్రామాలకు చెందిన అంబేద్కర్ యూత్ సుమారు 50 మంది జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు సిద్ధంతలు నచ్చి రాజానగరం నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి వారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపికి హెనీ క్రిస్టినా దంపతులు రాజీనామా



ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా ఆమె భర్త సురేష్ కుమార్ వైసిపి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 2014లో క్రిస్టీనా తాడికొండ అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌పై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 7564 ఓట్లు తేడాతో ఆమె ఓటమి చెందారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి హెనీ క్రిస్టీనాకు ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పి ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆమె ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్తగా ఉన్న ఆమె భర్త సురేష్ కుమార్ తాడికొండ అసెంబ్లీ సీటు దక్కుతుందని ఆశించారు. కానీ వైసిపి ఆయనను తప్పించి ఆ స్థానం ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి మేక తోటి సుచరితకు కేటాయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో కత్తెర దంపతులు వైసిపి క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. హార్వెస్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైసిపిలో చేరిన క్రిస్టినా దంపతులు పార్టీని వీడడం తాడికొండ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## పవన్ కళ్యాణ్ ప్రచార చర్యలు చట్ట వ్యతిరేకం కాదా !

- మేడా శ్రీనివాస్, సూటి ప్రశ్న



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
పవన్ కళ్యాణ్ పై ఎన్నికల సంఘం చర్యలకు ఆదేశించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈరోజు సాయంత్రం జరిగిన విలేఖరుల సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు. గాజు గ్లాస్ గుర్తు ఎన్నికల సంఘం వారు ఫ్రీ సింబల్స్ జాబితాలోకి ప్రకటించినప్పటికి పవన్ కళ్యాణ్ తన పార్టీ గుర్తుగా ప్రకటించుకుంటున్న వైనం ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ కు విరుద్ధం అని , నిబంధనలు విస్మరించే రాజకీయ పార్టీలు ఎవరైనా చట్టం ముందు సామానులుగానే ఎన్నికల సంఘం బావించాలని ,అందుకు భిన్నంగా ప్రవర్తించే రాజకీయ పార్టీలపై కఠినంగా వ్యవహరించే భాధ్యత ఎన్నికల సంఘానిదే నని ఆయన గుర్తు చేసారు.ఇప్పటికే గాజు గ్లాస్ గుర్తు జనసేన పార్టీ కి ఇవ్వరాదని, ఆ గుర్తు నిబంధనలు మేరకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ కే ఇవ్వాలని ఏపీ హై కోర్టులో వాజ్యం కొనసాగుతుంది. తీర్పు రిజర్వ్ లో వున్న విషయం అందరికి విదితమేనని , జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఎన్నికల సంఘానికి గుర్తు కోసం దరఖాస్తు చేసుకున్న అఫిడవిట్ మొత్తం లోపభూష్టమని , ఎన్నికల సంఘానికి 175 అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్నట్టుగాను , పార్లమెంట్ స్థానాలకు అస్సలు పోటీ చేయబోము అన్నట్టుగా నమ్మించి గాజు గ్లాస్ గుర్తు పొందే ప్రయత్నం చేసిందని , మా పోరాట ఫలితంగా ఎన్నికల సంఘం గ్లాస్ గుర్తును ఫ్రీ సింబల్స్ జాబితాలో చేర్చి నప్పటికి పవన్ కళ్యాణ్ ఆ గుర్తును సొంత గుర్తుగా ప్రచారం చేసికుంటూ న్నారని ,కేవలం 21 నియోజకవర్గాల లో మాత్రమే పోటీ చేస్తు ఇతర నియోజకవర్గాలలో సైతం ఆ గుర్తు ప్రభావం చూపే విధంగా జనసేన మిత్ర పక్షాలకు మేలు చేసే విధంగా గ్లాస్ గుర్తుతో మిత్ర పక్షాలకు అనుకూలంగా ప్రచారం సాగిస్తున్న పవన్ కళ్యాణ్ పై ఎన్నికల సంఘం చర్యలు చేపట్టక పోవటం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఎన్నికల నిబంధనల మేరకు పవన్ కళ్యాణ్ గ్లాస్ గుర్తు ను ఏ ఒక్క నియోజకవర్గం లోను ప్రచారం చేయరాదని,ఈ మేరకు పవన్ కళ్యాణ్ ప్రచార చర్యలపై చర్యలు చేపట్టమని ఈరోజు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశామని తెలిపారు.తక్షణమే పవన్ కళ్యాణ్ పై ఎన్నికల సంఘం చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో ప్రజా స్వామ్యం పై విశ్వాసం కోల్పోతారని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రశంగించారు.
ఈ విలేఖరుల సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్స్ డి వి రమణమూర్తి,ఆకుల మణికాంత్, బర్ల ప్రసాద్, కంతి రమాకాంత్,గోరు మహేష్ తదితరులు పాల్గొనియున్నారు.

# జనసేన తీర్థం పుచ్చుకున్న బ్రాహ్మణ సంఘ ప్రతినిధి పేరుబాబు



**కాకినాడరూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీలోనికి వివిధ కులాకు చెందిన నేతలు పార్టీ సభ్యత్వాలు తీసుకోవడానికి తరలి వస్తున్నారు. రెండు రోజుల క్రితం బ్రాహ్మణ సేవా సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసిన దినవాహి పేర్రాజు(పేరుబాబు) కాకినాడరూరల్ జనసేన కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఆయన వెంట మరో 20మంది పార్టీలోకి చేరడం విశేషం. దీంతో పాటు డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ మానేపల్లి బాబ్జీ కూడా పార్టీలోనికి చేరారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాత బ్రాహ్మణ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. పేద బ్రాహ్మణులకు అందాల్సిన పథకాలు అందకుండా పోయాయన్నారు. ఇటీవల అర్చకులు, పురోహితులపై అధికార పార్టీ నేతలు దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. బ్రాహ్మణ సంఘాలు పవన్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జనసేన వైపు మొగ్గు చూపి రాష్ట్ర స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారని, బ్రాహ్మణులు జనసేన వెంట రావడం, వారి ఆశీర్వచనాలు మా విజయానికి సోపానాలన్నారు. పేరుబాబు మాట్లాడుతూ నానాజీ 20ఏళ్ళ మిత్రుడన్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయడం జరిగిందన్నారు. వైఎస్‌లాగే జగన్ కూడా ప్రజా సంక్షేమమం, బ్రాహ్మణ సంఘాల సమస్యలు పరిష్కరిస్తారని ఎంతో ఆశించామని, దానిని నీరుగార్చారన్నారు. చంద్రబాబు కార్పోరేషన్ ఏర్పాటు చేసి 13రకాల పథకాలను అమలు చేశారన్నారు. పేద బ్రాహ్మణులకు ఈ పథకాలు ఊరటనిచ్చాయన్నారు. వేదం చదువుకునే బ్రాహ్మణులకు ఆర్థిక సహాయాన్ని అందించేవారన్నారు. విదేశి విద్యకు 10లక్షలు అందించేవారన్నారు. జగన్ అధికారంలోనికి రాగానే వాటిని రద్దు చేయడంతో చాలా మంది బ్రాహ్మణులు అప్పుల పాలయ్యారన్నారు. పవన్ మొట్టమొదటిగా నెల్లి మర్లలో బ్రాహ్మణ మహిళకు అసెంబ్లీ టికెట్ కేటాయించారని, సంఘం తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి అధికారంలోనికి రాగానే అన్ని పథకాలు అమలవుతాయని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. కూటమి విజయానికి పూర్తి స్థాయిలో కృషి చేసి విజయం సాధించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రేపటినుండే మండలంలో పర్యటించి బ్రాహ్మణ ఓట్లు జనసేనకు పూర్తిస్థాయిలో పడే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి ప్రసాద్, అడ్డాల సూర్యానారాయణ, రేపాక సర్వేస్వరరావు, దినవాహి వెంకట్రాజు, తురగా సంతోష్, దుర్గా ప్రసాద్, శర్మ, పుల్లా శ్రీరాములు, పుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు. ముందుగా సర్పవరం గ్రామంనుండి బారీ స్థాయిలో జనసేన కార్యాలయానికి తరలి వచ్చారు. నానాజీ నాయకత్వం వర్ధిల్లాలని, పవన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.
నానాజీతో మాట్లాడిన రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దుర్గా ప్రసాద్ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు సత్యవాడ దుర్గా ప్రసాద్ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీతో ఫోన్‌లో మాట్లాడారు. బ్రాహ్మణుల మద్దతు పూర్తి స్థాయిలో జనసేన పార్టీకి ఉంటుందన్నారు. అదే విధంగా కాకినాడరూరల్‌లో త్వరలో తాను పర్యటించి సంఘాల మద్దతును అందించడం జరుగుతుందన్నారు. పేరబాబు పార్టీలో చేరిన వెంటనే దుర్గా ప్రసాద్‌కు తెలియజేయడం జరిగింది. నానాజీతో మాట్లాడుతాననగానే పేరుబాబు ఫోన్‌లో వీరద్దరినీ కలపడం జరిపింది. బ్రాహ్మణులకు తగిన సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. బ్రాహ్మణులపై దాడులు చేస్తే ఊరికునేది లేదని నానాజీ స్పష్టం చేశారు.

## వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న చిర్ల



**కొత్తపేట ఏప్రియల్ 12. విశ్వం వాయిస్ న్యూస్**
వానపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన మండపం నందు జరిగిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి.

## 14న విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో - భగవద్గీత అష్టావధానం - కవులకు సత్కారం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**



విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యాన స్థానిక గౌతమ ఘాట్ లోని శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు భగవద్గీత అష్టావధానం జరుగుతుంది. స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం శాఖ ఈసీ మెంబర్ వనపర్తి సత్యనారాయణ, మాట్లాడుతూ పీఠం నవమ పీఠాధిపతులు సద్గురు డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి దివ్య ఆశీస్సులతో భగవద్గీత అష్టావధానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బల్లిపాడుకు చెందిన తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ విద్యార్థి అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వర రావు ఈ అష్టావధానం చేస్తారని తెలిపారు. వేదావధానం నుంచి కవితావధానం వచ్చిందని, ఎంతోమంది అవధానులు అష్టావధానాలు, శతావధానాలు, సహస్రావధానాలు చేసారని, ఇంకా చేస్తున్నారని ఆయన వివరించారు. అయితే భగద్గీతను అవధానంగా మలిచి 21ఏళ్ల ఉమామహేశ్వరరావు ఇప్పటివరకు 19వ అవధానాలు చేసారని, 20వ అష్టావధానం రాజమండ్రిలో చేస్తున్నారని ఆయన చెప్పారు. అవధాన ప్రాచార్య, పద్య కళాతపస్వి, శ్రీ ధూళిపాళ మహాదేవమణి సభా సంచాలకులుగా వ్యవహరిస్తారు. తెలిపారు.
పీఠం శాఖ కార్యదర్శి డి. కృష్ణంరాజు మాట్లాడుతూ డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి అధ్యక్షతన జరిగే అష్టావధానానికి అవధాన ప్రాచార్య, పద్యకళాతపస్వి, శ్రీ ధూళిపాళ మహాదేవమణి సభా సంచాలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అనంతరం కవులకు, గౌతమఘాట్ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులకు సత్కారం ఉంటుందని తెలిపారు. పివిఎస్ కృష్ణారావు మాట్లాడుతూ ఈ సాహితీ కార్యక్రమానికి సాహితీ ప్రియులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.కళాగౌతమి వ్యవస్థాపకులు డాక్టర్ బులుసు వివిఎస్ మూర్తి(శ్లోకదర్శనము), శతావధాన శరత్ చంద్ర, డాక్టర్ తాతా సందీప్ శర్మ (సంఖ్యాదర్శనము), నర్తకఋషి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ (అంత్యాక్షరి), తెలుగు పండిట్ దువ్వూరి మల్లికార్జున రావు (వ్యస్తాక్షరి ), డాక్టర్ బీహెచ్ వి రమాదేవి (అఖండపఠనం), దేవవరపు నీలకంఠ రావు (విలోమపఠనం), విద్యా విశారద డాక్టర్ అద్దేపల్లి సుగుణ (అక్షర దర్శనం), తెలుగు పండిట్ ఎం. వెంకటలక్ష్మి(అప్రస్తుత ప్రసంగం) పృచ్ఛకులుగా వ్యవహరిస్తారు. పీఠం శాఖ అధ్యక్షులు ఎం ఆర్ కె రాజు, మెంబర్స్ శేఖర్, కలికి మూర్తి, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి నైపుణ్యశిక్షణ ఎంతో ఉపయోగం

- ప్రోత్సహిస్తున్న రాంబాబు అభినందనీయులు
- సిటీఆర్ఐ సీనియర్ సైంటిస్ట్ డా.కె . సుమన్ కల్యాణి ప్రశంసలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
మహిళలు స్వయం వృద్ధి సాధించాలంటే నైపుణ్యం గల వృత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని సిటిఆర్ఐ సీనియర్ సైంటిస్ట్ డా.కె సుమన్ కల్యాణి అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఉచిత కుట్టు%ల%మగ్గం వర్క్ శిక్షణా కేంద్రంలో జరిగిన 71వ బ్యాచ్ ముగింపు ఉత్సవంలో కల్యాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్.గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కల్యాణి మాట్లాడుతూ మహిళలు కష్టపడి సంపాదించిన మొత్తాలు పొదుపు చేయడం వల్లే, కుటుంబాలు ఆర్థికంగా నిలబడగడుగుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భార్యాభర్తలిద్దరూ కష్టపడి సంపాదిస్తేనే కుటుంబం గౌరవంగా బ్రతికే వీలుందని అందరూ చేతి వృతులు నేర్చుకోవాలి అని ఆమె కోరారు.ఇంటిలో ఉండే మగ్గం, కుట్టు పని ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఆలోచనలు కొత్త గా వుండాలి,చేసే పని అంకితభావం తో చేయాలని అప్పుడే మంచి ప్రగతి సాధించవచ్చని ఆమె అన్నారు. వృత్తి శిక్షణ ద్వారా వేలాది మందికి శిక్షణ అందించిన స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు రాంబాబు కృషిని కల్యాణి అభినందించారు.స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలు గా స్వర్ణాంధ్ర సేవా సంస్థ తరపున కంప్యూటర్, కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ లో శిక్షణ ద్వారా సుమారు 18090 మందికి ఉచిత శిక్షణ అందించినట్లు తెలిపారు. అనేకమంది క్రాఫ్ట్ టీచర్లుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని కొంతమంది స్వయం ఉపాధిని పొందుతున్నారని రాంబాబు తెలిపారు. శిక్షణ కాలములో ఉచితంగా మెటీరియల్,మధ్యాహ్న భోజనంతో పాటు శిక్షణ అనంతరం ఉచితంగా సర్టిఫికెట్లు,జ్ఞాపికలు బహుకరిస్తామన్నారు. ఈ బ్యాచ్ లో మగ్గం, కుట్టు మిషను లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన సుబ్బలక్ష్మి, బుజ్జి, సంతోషి,వీరలక్ష్మి, ధనలక్ష్మి, జ్యోతి, విరజ, అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సుమన కల్యాణి నీ దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం టీచర్ దివ్య, కుమారి, రత్నం, ,ద్వారక, దుర్గ, దేవి,శశికళ, తది తరులు పాల్గొన్నారు.నూతన బ్యాచ్ శిక్షణ ఏప్రిల్ 15 నుండి ప్రారంభం అవుతున్నాయని ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో స్వయంగా,లేదా ఫోన్ నంబర్ 9849847489 ద్వారా సంప్రదించాలని రాంబాబు కోరారు.

# శంఖవరం ఆరోగ్య సురక్ష శిబిరాలు పరిసమాప్తం ...!

## ఈ ఏడాది చివరి సురక్ష శిబిరం మండపంలో... 409 మందికి వైద్యంతో విజయవంతం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంనకు సంబంధించి ఇప్పటి వరకూ నిర్దేశించిన కాలనిర్ణయ మార్గదర్శకాల మేరకు మండపం సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంతో వైద్య శిబిరాలు పరిసమాప్తం అయ్యాయి. మండపం వైద్య శిబిరమే కట్టకడపటిది. 2023 సంవత్సరంలో మొదటి విడతలో కాకినాడ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహించిన అన్ని మండలాల కంటే శంఖవరం, రౌతులపూడి మండలాల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ప్రత్యేక పర్యవేక్షకులు, శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాల్లో ఒక్క శంఖవరం మండలం నుంచే అత్యధికంగా రికార్డు స్థాయిలో 64 కేసులను జిల్లా ఆరోగ్యశ్రీకి సిఫారసు చేసి జిల్లా స్థాయిలో శంఖవరం మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ఈ 2024 ఏడాది 2 జనవరి నుంచి నిర్వహిస్తూన్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణలో కూడా లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయడంలో కూడా ముందు వరసలో ఉన్న మండలాల్లో కెల్లా శంఖవరం మండలమే ముందున్నదిగా మరో రికార్డును నమోదు చేసుకుంది. ఇక ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు పూర్తి అయ్యేవరకూ కూడా ఈ మండలంలో ఇక జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహించాల్సిన అవసరం లేదు. ఎన్నికల అనంతరం ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వ విధాన నిర్ణయం మేరకు, నిర్దేశించే మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఈ వైద్య శిబిరాలను నిర్వహించాల్సి ఉంటుంది. అంత వరకూ శంఖవరం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణకు తాత్కాలిక విరామమే. ఆ మేరకు మండల వైద్య ఆరోగ్య శాఖ, మండల సచివాలయ శాఖల సిబ్బందికి ఈ ఒక్క విషయంలో తాత్కాలిక ఉపశమనమే, విరామమే.

ఇక నేడు శంఖవరం మండలం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండపం సచివాలయం కార్యదర్శి కారుకొండ శ్రీనివాస్ సౌజన్యంతో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, నేత్ర విభాగం, ఆరోగ్య శ్రీ, రక్త పరీక్షలు, మందుల పంపిణీ వంటి కౌంటర్లను ఏర్పాటు చేశారు. రోగులు అందరికీ రక్త ప్రసరణ, రక్త శాతం నమోదు, మధుమేహం, మూత్రం, డెంగ్యూ, ఈసీజీ, కఫం, మలేరియా, బరువు తూకం వంటి ఏడు రకాల వైద్య పరీక్షలను చేసారు. రోగుల కోసం 76 రకాల మందులను అందుబాటులో ఉంచారు. శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి స్త్రీ, ప్రసూతి వైద్యురాలు వి. శ్రావణి, ప్రత్తిపాడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్యురాలు పి.ఎం.ఎల్. ప్రియాంక, తుని పాండురంగ ప్రైవేటు ఆస్పత్రి ఎముకల వైద్యులు వి.వాసుదేవరెడ్డి వేర్వేరు కౌంటర్లలో ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆరుబయట ఎండలు మండుతూ ఉన్నప్పటికీ వృద్ధులు, వైకల్యం కలవారూ కూడా అతి ప్రయాస అయినప్పటికీ మొత్తం మీద అత్యధికంగా 409 మంది స్త్రీ, పురుషులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. వీరిలో అవసరమైన అందరు రోగులకూ వైద్య సహాయం అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



ఇదే సమయంలో శంఖవరం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, జిల్లా మలేరియా అధికారి, తుని, కోటనందూరు, రౌతులపూడి, శంఖవరం మండలాల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ప్రత్యేక పర్యవేక్షకులు భాస్కర్రావు పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ఓ.ఆర్.ఎస్. కార్నర్ పేరుతో ఓ.ఆర్.ఎస్. పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. దగ్గరుండి అవసరమైన వారందరికీ పేకెట్లను పంపిణీ చేయించారు. ఉపాధి హామీ పథకం కూలీల కోసం ప్రత్యేకంగా పేకెట్లను క్షేత్ర స్థాయిలో పంపిణీ చేసే ఏర్పాట్లను కార్యదర్శి కారుకొండ శ్రీనివాస్ చేసారు. వైద్య శిబిరం నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు సిబ్బంది అంకిత భావాన్ని అభినందించారు. తొమ్మిది నెలలు నిండు గర్భిణీగా ఉండి, మరో 10 రోజుల్లో పురుటి సమయం ఆసన్నమౌతున్నా కూడా ప్రసూతి సెలవులు కూడా తీసుకోకుండా మండపం సచివాలయం ఏఎన్ఎం. ఎ.సుష్మ ఎంతో నిబద్ధతతో భాధ్యతగా అన్నీ తానై విధులను నిర్వహించిన సహనశీలత్వ తీరు తెన్నులు అందర్నీ ఆకర్షించాయి. అభినందనలు అందుకునేలా చేసాయి. ఈ కార్యక్రమంలో సచివాలయం విద్యా, సంక్షేమ కార్యదర్శి కొంకిపూడి త్రినాథ్, శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి పి.హెచ్.ఎన్. కొత్తల మేరీ, హెల్త్ విజిటర్ తిప్పన వెంకటలక్ష్మి, ఏ.ఎన్.ఎం.లు ఉందుర్తి గ్లోరీ, మలకా సుగుణ, లక్ష్మీకుమారి, ఎం.ఎల్.హెచ్.పీ. సమీరా, ఆశ కార్యకర్తలు నాగమణి, కోగూరి నాగమణి, జక్కల సూర్యకాంతం, జక్కల సునీత, పైడిపల్లి విజయ, గనిల నూకరత్నం, జి.నాగలక్ష్మి, 104 వాహనం పైలట్ ఎంటిపల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు

# కూటమికి గుణపాఠం తప్పదు

**- 99 శాతం హామీలను నెరవేర్చిన నాయకుడు సీఎం జగన్**

**కాకినాడ రూరల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్ధి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** విశ్వసనీయతలేని కూటమికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గొర్రిపూడిలో స్థానిక నాయకులు, పార్టీకార్యకర్తలతో కల్సి ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు చీకాల సుబ్బారావు, పీఏసీఎస్ మాజీచైర్మన్ చీకాల అప్పలరాజు తదితర పార్టీ నాయకులతో కల్సి మోటారైసైకిళ్లపై, ఆటోలపై పార్టీకార్యకర్తలు స్వాగతం పలికి ఇంటింటికీ తీసుకెళ్లగా ఎమ్మెల్యే కన్నబాబు ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా అంబేడ్కర్ కాలనీలో ఎమ్మెల్యే కన్నబాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తర్వాత రామాలయాల్లో, దుర్గాదేవి, నూకాలమ్మ, బసవేశ్వరస్వామి ఆలయాల్లో కన్నబాబు పూజలుచేసి, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటతప్పని, మడమ తిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. 99 శాతం వాగ్దానాలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు మంచి చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చూసి వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఓటమి తప్పదని తెలుసుకుని చంద్రబాబు పూటకో మాట, రోజుకో వాగ్దానం చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థపై అవాకులు, చెవాకులు పేలిన చంద్రబాబు ఇప్పుడు మాటమార్చి కొనసాగిస్తామని చెప్పడం ఆయన నిలకడలేని తత్వానికి నిదర్శనమన్నారు. పథకాలు ఇస్తూ పోతే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని చెప్పిన బాబు, ఇప్పుడేమో తాను ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి అమ్మఒడి ఇస్తానని చెప్పడం ఆయన నీచ రాజకీయాలకు అద్దం పడుతోందని విమర్శించారు. నయాపైసా లంచం లేకుండా ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని తెలిపారు. ప్రజా రంజక పాలన కోసం మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకుందామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే తనను, ఎంపీగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించాలని కన్నబాబు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, మండల సర్పంచ్ సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, వలసపాకల, పాతర్లగడ్డ, గొడ్డటిపాలెం సర్పంచ్లు వాసంశెట్టి రామారావు, నాగిరెడ్డి ఏసుబాబు, వాసంశెట్టి శ్రీనుబాబు, మండల సలహా సంఘం చైర్మన్ కోట వెంకటేశ్వరరావు, వైఎస్సార్సీపీ నాయకులు కానూరి హరిబాబు, ఎర్రంనీడి సుబ్రహ్మణ్యం, పుణ్యమంతుల గంగరాజు, జల్దాని ఏసు గంగాధర్, శ్రీపాదం



వెంకటరమణ, కేత శ్రీనివాస్, గండి భాగ్య శేఖర్, గండి సింహాచలం, దేపాటి అచ్చిబాబు, నులుకుర్తి వీరన్న, పైలా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో
# రాయవరం విజ్ఞాన్ కళాశాల ప్రభంజనం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో రాయవరం విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రతీ విభాగం లో ప్రథమ స్థానం సాధించారని ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో జి.శ్రీ లక్ష్మి మనోజకి 1000 మార్కుల కు గాను 981 మార్కులు సాధించి జిల్లాస్థాయి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచింది. జూనియర్ బైపిసి విభాగంలో కె.ధన లక్ష్మికి 440 మార్కులకు గాను 428 మరియు పావని కీ 413 మార్కులు సాధించారు.సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను కె.దుర్గాభవాని 975,ఎమ్ లోకేశ్వరికి 972 మరియు దేవి సురేఖ 970 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎన్ మాధవి దేవి 470 మార్కులకు 459 మార్కులు సాధించినదని.జూనియర్ సిఈసి విభాగం లో కె.త్రివేణి 500 మార్కులకు గాను 472 మార్కులు వచ్చినవి.ఈ సందర్భగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్.మళ్లీడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ రూరల్ ప్రాంత విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి కారణమైన విజ్ఞాన్ కళాశాల అకడమిక్ ప్లాన్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల ప్రోత్సాహం అని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో కార్పొరేటు స్థాయిలో






మంచి విద్యను అందిస్తున్నాము కావున పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన ప్రతీ విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచన చేశారు. డాక్టర్ జి.సి.ఎన్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ ప్రాంత విద్యార్థులకు మండల స్థాయిలో మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దిన విజ్ఞాన్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్.మళ్లీడి అమ్మిరెడ్డి ఉపాధ్యాయబృందానికి, విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలయజేశారు.అతి తక్కువ ఫీజులతో, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తున్నదని చెప్పడానికి మండల స్థాయిలో విజ్ఞాన్ విద్యార్థులు సాధించిన విజయమే నిజమైన నిదర్శనం. డాక్టర్ టీ.నవీన్, పి.కమలారెడ్డి, టీ.సుబ్బిరామిరెడ్డి, ఎన్.వెంకటరమణ, వి.ఫణి కృష్ణా రెడ్డి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందానికి, యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ అర్హతతో ప్రముఖ హకల్ ఎచ్ సి ఎల్ సంస్థలో ఉద్యోగ అర్హత సాధించిన మా విద్యార్థిని కె.లిఖితని కళాశాల చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.

# అమలాపురం శ్రీ చైతన్య విద్యార్థులు విజయ దుందుభి







**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ రెండవ లెవెల్ పరీక్ష ఫలితాలలో అమలాపురం శ్రీ చైతన్య విద్యార్థులు విజయ దుందుభి మోగించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం శ్రీ ఎం.వి.సురేష్ తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఐ. ఎన్. టి. ఎస్. ఓ. సెకండ్ లెవెల్ లో గ్రాండ్ ప్రైజ్ సాధించిన సూర్య సాత్విక్ కు లాప్టాప్, ఫస్ట్ ప్రైజ్ సాధించిన జ్ఞాన జోషిత మరియు సాహిత్య వర్ధని లకు టాబ్ లను వారి చేతుల మీదుగా అందజేశారు.

స్థానిక శ్రీ చైతన్య స్కూలు, అమలాపురం బ్రాంచ్ ల నుండి ఒక లాప్టాప్, రెండు టాబ్ లను, మూడో బహుమతి ముగ్గురు విద్యార్థులు, నాలుగవ బహుమతి ఇద్దరు విద్యార్థులు, 5వ బహుమతి ఐదుగురు విద్యార్థులు, స్పెషల్ ప్రైజు ఇద్దరు విద్యార్థులు, కన్సో లేషన్ ప్రైజులు 62, గోల్డ్ మెడల్స్ 154 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు.ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను ఏజీఎం సురేష్ ,ఆర్ .ఐ శ్రీనివాస్ , జోనల్ కోఆర్డినేటర్ వి. వి శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ శ్రీమతి వాసు, శ్రీనివాసులు అభినందనలు తెలియజేశారు.కార్య దక్షత ఏకాగ్రత మరియు అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వలన ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని ఈ విజయానికి తగిన తోడ్పాటును అందించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీన్లు, ఇన్చార్జులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ధ్రువీకరణ పత్రాలు లేని కుక్ వేర్, ఫ్లాట్ టవా ఐటమ్స్ సీజ్ చేసిన రైల్వే పోలీసులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** రైల్వే అడిషనల్ డీజీపీ కుమార్ విశ్వజిత్ ఆదేశాల మేరకు, విజయవాడ రైల్వే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ రాహుల్ దేవ్ సింగ్ మార్గ దర్శకత్వంలో రాబోవు జనరల్ ఎలక్షన్స్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో బాగముగా,రాజమండ్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ ఎల్.మోహనరావు సూచనలు ప్రకారం రాజమండ్రి జి ఆర్ పి ఇన్స్పెక్టర్ పి. విజయశంకర్ ఆద్వర్యంలో జి ఆర్ పి ఎస్ ఐ పి. లావరాజు, ఎం. మావుళ్ళు మరియు బి. రవికుమార్ వారి జి ఆర్ పి సిబ్బంది మరియు ఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి రాజమండ్రి రైల్వే స్టేషన్ పార్సెల్ ఆఫీసు నందు ముమ్మర తనికీలు చేస్తుండగా ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని 60 నాన్ స్టిక్ కుక్ వేర్ మరియు 24 నాన్ స్టిక్ ఫ్లాట్ టవా మొత్తం గా 84 ఐటమ్స్ మొత్తం రూపాయాలలో.21,000/- లను సీజ్ చేసి ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అసెంబ్లీ కన్స్టిట్యూన్సీ వారి ద్వారా తూర్పుగోదావరి జిల్లా ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీ వారికి తదుపరి చర్య నిమిత్తం స్వాధీనం చేశారు. సదరు ఎలెక్షన్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో ముఠాలను వెలికితీయడంలో రాజమండ్రి గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు ఆర్పీఎఫ్ వారు ప్రత్యేక టీం ల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పాటు చేసి, రాజమండ్రి ద్వారపూడి మరియు గోదావరి రైల్వే స్టేషన్ పరిధిలో ముమ్మరముగా తనిఖీలు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ తెలియజేశారు.ధ్రువీకరణ పత్రాలు లేని కుక్ వేర్, ఫ్లాట్ టవా ఐటమ్స్ సీజ్ చేసిన రైల్వే పోలీసులు

# వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం శుక్రవారం ఆ పార్టీ నాయకులు మండలకేంద్రం కరప పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కురసాల కన్నబాబుని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ కి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాలుగున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ది గురించి వివరించారు. ప్రజలకు మరింత సంక్షేమ లబ్ధి చేకూరాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, వైస్ఎంపీ పాట్నీడి భీమేశ్వరరావు, గ్రామకమిటీ అధ్యక్షుడు మేడిశెట్టి సత్తిబాబు, ఉపసర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, వైఎస్సార్సీపీ నాయకులు సాదే లోహిదాస్, నక్కా సత్తిబాబు, గొర్రెల శ్రీనివాస్, తుమ్మలపల్లి చంద్రనగేష్, ముద్రగడ నానాజీ, వీరబాబు, మద్దూరి భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ నక్కా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.




# భజే వాయు వేగం' పోస్టర్ విడుదల



యువి క్రియేషన్స్ సమర్పణలో హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను హీరో మహేష్‌బాబు సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయని ఆయన అభినందించారు. చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. హీరోయిన్‌గా ఐశ్వర్య మీనన్ నటిస్తున్నారు. రాహుల్‌టైసన్ ఓ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ప్రశాంత్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజరుకుమార్ రాజు పి., కోప్రొడ్యూసర్‌గా ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కో ప్రొడ్యూసర్‌గా అజరు కుమార్ రాజు వ్యవహరిస్తున్నారు. క్రికెట్‌బ్యాట్‌తో హీరో కార్తికేయ పరుగులు పెడుతుండటం, మరోవైపు పెద్దమొత్తంలో డబ్బు ఎగరటం కనిపిస్తోంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర నిర్మాతలు ప్రకటించారు.

## ఆస్పత్రిలో చేరిన నటుడు సాయాజీ షిండే



హైదరాబాద్: ప్రముఖ నటుడు సాయాజీ షిండే ఆస్పత్రిలో చేరారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మహారాష్ట్రలోని సతారాలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. పలు పరీక్షల అనంతరం గుండెలో కొన్ని బ్లాక్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో యాంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు.

# నేషనల్ క్రష్..

## ఫ్లవర్ కంటే సుకుమారంగా..

టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు బాలీవుడ్ లో కూడా ఈ భామకు అవకాశాలు పెరుగుతూ ఉన్నాయి ప్రతి ఏడది మినిమమ్ సాలిడ్ సక్సెస్ అందుకుంటూ కెరీర్ గ్రోత్ పెంచుకుంటున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హైలెట్ గా నిలుస్తూనే ఉంటుంది. అమ్మడు గత ఏడాది యానిమల్ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక సినిమా తేడా కొట్టినా మళ్ళీ వెంటనే బౌన్స్ ప్యాక్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటోంది.

టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు బాలీవుడ్ లో కూడా ఈ భామకు అవకాశాలు పెరుగుతూ ఉన్నాయి. ఇక వరల్డ్ వైడ్ గా ఈ బ్యూటీకి ఫ్యాన్స్ ఉన్నారు అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తేనే అర్థమవుతుంది. ఇక రీసెంట్ గా ఈ బ్యూటీ లైఫ్ స్టైల్ ఏషియా మ్యాగజైన్ ను ఇచ్చిన ఫోటోషఉట్ లో చాలా సుకుమారంగా కనిపించింది. చిన్న గౌనులో అమ్మడు ఒక అందమైన ఫ్లవర్ తరహాలో స్టిల్ ఇచ్చింది అంటూ ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

రష్మిక మందన్న వెస్టన్ ఆస్ట్రేలియా వండర్స్ ను ఎక్స్ ప్లోర్ చేస్తోంది అంటూ ఆ మ్యాగజైన్లో ఒక అందమైన క్యాప్షన్ కూడా ఉంది. రష్మిక ఎలాంటి స్టిల్ ఇచ్చిన కూడా అందులో ఆకట్టుకునే హావభావం ఉంటుంది అని మరోసారి రుజువయింది. ఇక ఈ బ్యూటీ తన స్లీవ్ లెస్ అందాలతో కూడా అబ్బాయిలను మతిపోగోట్టేసింది అని చెప్పవచ్చు. ఇక రష్మిక మందన సినిమాల విషయానికి వస్తే అమ్మడు యానిమల్ సినిమా తర్వాత మరింత బిజీగా మారిపోయింది.

ఇప్పుడు ఆమెకు సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా బాలీవుడ్ లో కూడా చాలా అవకాశాలు వస్తూ ఉన్నాయి. కానీ తొందరపడకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తోంది. గత ఏడాది విజయ్ తో వారిసు సినిమా కూడా చేయగా కమర్షియల్ గా సినిమా బాక్సాఫీస్ వద్ద బాగానే క్లిక్ అయింది. హిందీలో మిషన్ మజ్ను అనే సినిమా కూడా చేసింది.

ప్రస్తుతం పుష్ప 2 సినిమా షఉటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఆమె లిస్టులో రెయిన్ బో, ది గర్ల్ ఫ్రెండ్ అనే మరో రెండు సినిమాలు కూడా ఉన్నాయి. హిందీలో కూడా ఒక సినిమా షఉటింగ్ దశలో ఉంది. తప్పకుండా పుష్ప సెకండ్ పార్ట్ కూడా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి సక్సెస్ అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత రష్మిక రేంజ్ మరింత పెరిగినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.







# 'నాకు మరో అవకాశం లేదు'

## ఒలింపిక్స్ బాధ్యతల నుంచి వైదొలిగిన మేరీకోమ్



దిల్లీ: ప్రపంచ ఛాంపియన్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్ కీలక ప్రకటన చేశారు. వచ్చే పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ తరఫున చెఫ్ డి మిషన్ బాధ్యతల నుంచి వైదొలిగారు. ఈ మేరకు భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉషకు ఆమె లేఖ రాశారు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, తనకు మరో అవకాశం లేదని మేరీ కోమ్ వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్‌లో మేరీ కోమ్‌ను చెఫ్ డి మిషన్‌గా నియమిస్తూ మార్చి 21న భారత ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రకటన చేసింది. జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే భారత బృందానికి ఆమె లాజిస్టికల్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించాల్సి ఉంది. అయితే ఉన్నట్టుండి ఆ బాధ్యతల నుంచి ఆమె వైదొలిగారు. "ఈ దేశానికి సాధ్యమైనంతవరకు సేవ చేయడం నేను గౌరవంగా భావిస్తా. అందుకు మానసికంగా సిద్ధంగా ఉన్నా. అయితే, వ్యక్తిగత కారణాల వల్ల ఈ ప్రతిష్ఠాత్మక బాధ్యతను నేను నిర్వర్తించలేకపోతున్నా. అందుకే ఆ పదవి నుంచి వైదొలుగుతున్నా. ఈ పరిస్థితి నాకు చాలా ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ.. మరో అవకాశం లేకుండాపోయింది. నా దేశం తరఫున ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న అథ్లెట్లను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుంటా" అని మేరీ కోమ్ తన లేఖలో పేర్కొన్నారు. దీనిపై పీటీ ఉష స్పందించారు. దిగ్గజ బాక్సర్ ఈ బాధ్యతల నుంచి వైదొలగడం బాధాకరమన్నారు. అయితే, ఆమె నిర్ణయాన్ని, వ్యక్తిగత గోప్యతను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే మేరీ కోమ్ స్థానంలో కొత్త వారిని నియమిస్తామని వెల్లడించారు. 41 ఏళ్ల మేరీ కోమ్ గురించి ఇటీవల రిటైర్మెంట్ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. వాటిని ఆమె కొట్టిపారేశారు. తాను ఇప్పుడే బాక్సింగ్‌కు వీడ్కోలు పలకాలనుకోవడం లేదని, ఫిట్‌నెస్‌పై దృష్టిపెడుతున్నానని తెలిపారు.

## ఇప్పట్లో రిటైర్ కాను: రోహిత్



**న్యూఢిల్లీ:** మరో రెండు, మూడేళ్లు కచ్చితంగా క్రికెట్ ఆడతానని భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. 2025 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప ఫైనల్‌తో పాటు, 2027 వన్డే వరల్డ్‌కపలోనూ ఆడాలనుందని తెలిపాడు.'ప్రస్తుతం నా ఆటతీరు మెరుగ్గానే ఉంది. అందుకే వ ం రి కా ె న ా ్ల ళ ి ్ల కొనసాగాలనుకుంటున్నా. నా దృష్టిలో వన్డే వరల్డ్‌కప్ అసలైన టోర్నీ. మేమంతా 50 ఓవర్ల ఫార్మాట్‌ను చూసే పెరిగాం.అందుకే గతేడాది ఆ మెగా టోర్నీని గెలవాలని భావించాం. ఫైనల్ వరకు అంతా సవ్యంగా సాగినా తుది మెట్టుపై బోల్తా పడ్డాం. ఎందుకిలా జరిగిందని ఆలోచించాం. అయితే ఫైనల్లో మా ఆటతీరు బాలేదని చెప్పలేం. ఆసీస్ మాకన్నా కాస్త మెరుగ్గా ఆడిందంతే' అని రోహిత్ ఓ చాట్‌షోలో చెప్పాడు.

# లక్నో జోరుకు బ్రేక్

### 6 వికెట్ల తేడాతో ఢిల్లీ గెలుపు
### కుల్దీప్ మాయాజాలం
### ఫ్రేజర్, పంత్ మెరుపులు



లక్నో: ఐపీఎల్‌లో హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ బ్రేక్ వేసింది.

ముందుగా బౌలర్లు, లక్ష్యఛేదనలో బ్యాటర్లు బాధ్యత కనబరచడంతో పంత్ బృందం 6 వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట లక్నో 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఆయుశ్ బదోని (35 బంతుల్లో 55 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో రాణించాడు.

స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 3, పేసర్ ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు తీశారు. తర్వాత ఢిల్లీ 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసి గెలిచింది. తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న ఆస్ట్రేలియా యువతార జేక్ ఫ్రేజర్ మెగర్క్ (35 బంతుల్లో 55బీ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), రిషభ్ పంత్ (24 బంతుల్లో 41బీ 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగి ఢిల్లీ గెలుపుతో కీలకపాత్ర పోషించారు.

**ఆదుకున్న బదోని**

ఆరంభంలో ధాటిగా ఆడిన లక్నో జట్టు పవర్‌ప్లేలో 57/2 స్కోరు చేశాక కుల్దీప్ ఉచ్చులో పడింది. వరుస బంతుల్లో స్టొయినిస్ (8), పూరన్ (0)లను కుల్దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత రాహుల్ (22 బంతుల్లో 39, 5 ఫోర్లు, 1 సిక్స్), దీపక్ హుడా (10), కృనాల్ పాండ్యా (3)ల వైఫల్యంతో 94 పరుగులకే 7 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో ఆయుశ్ బదోని... అర్షద్ (16 బంతుల్లో 20 నాటౌట్)తో కలిసి 8వ వికెట్‌కు 73 పరుగులు జోడించాడు.

**సిక్సర్లతో అలరించి...**

ఢిల్లీ జట్టు ఆరంభంలోనే వార్నర్ (8), పృథ్వీషా (22 బంతుల్లో 32బీ 6 ఫోర్లు)లను కోల్పోయింది. అయితే ఫ్రేజర్, రిషభ్ పంత్ లక్నో బౌలర్ల భరతం పట్టి ఢిల్లీని లక్ష్యంవైపు నడిపించారు. కృనాల్ 13వ ఓవర్లో ఫ్రేజర్ మూడు వరుస సిక్స్‌లు బాదడంతో ఆ ఓవర్లో 21 పరుగులు వచ్చాయి.

31 బంతుల్లో అతని అర్ధసెంచరీ పూర్తయ్యింది. జట్టు స్కోరు 140 వద్ద ఫ్రేజర్‌ను నవీనుల్ పెవిలియన్ చేర్చగా మూడో వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరుసటి ఓవర్లోనే పంత్‌ను బిష్ణోయ్ అవుట్ చేయగా, మిగతా లాంఛనాన్ని స్టబ్స్ (15 నాటౌట్), హెూప్ (11 నాటౌట్) పూర్తి చేశారు.

**స్కోరు వివరాలు**

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: డికాక్ (ఎల్బీడబ్ల్యూ) (బి) ఖలీల్ 19బీ రాహుల్ (సి) పంత్ (బి) కుల్దీప్ 39బీ పడిక్కల్ (ఎల్బీడబ్ల్యూ) (బి) ఖలీల్ 3బీ స్టొయినిస్ (సి) ఇషాంత్ (బి) కుల్దీప్ 8బీ పూరన్ (బి) కుల్దీప్ 0బీ హుడా (సి) వార్నర్ (బి) ఇషాంత్ 10, బదోని (నాటౌట్) 55బీ కృనాల్ (సి) పంత్ (బి) ముకేశ్ 3బీ అర్షద్ (నాటౌట్) 20బీ ఎక్స్‌ట్రాలు 10బీ మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 167. వికెట్ల పతనం: 1-28బీ 2-41, 3-66, 4-66, 5-77, 6-89, 7-94. బౌలింగ్: ఖలీల్ 4-0- 41-2, ఇషాంత్ 4-0-36-1, ముకేశ్ 4-0-41-1, అక్షర్ 4-0-26-0, కుల్దీప్ 4-0-20-3.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీషా (సి) పూరన్ (బి) బిష్ణోయ్ 32బీ వార్నర్ (బి) యశ్ 8బీ ఫ్రేజర్ (సి) అర్షద్ (బి) నవీనుల్ 55బీ పంత్ (స్టంప్డ్) రాహుల్ (బి) బిష్ణోయ్ 41బీ స్టబ్స్ (నాటౌట్) 15బీ హెూప్ (నాటౌట్) 11బీ ఎక్స్‌ట్రాలు 8బీ మొత్తం (18.1 ఓవర్లలో 4 వికెట్లకు) 170. వికెట్ల పతనం: 1-24, 2- 63, 3-140, 4-146. బౌలింగ్: అర్షద్ 3.1-0 -34-0, నవీనుల్ 3-0-24-1, యశ్ ఠాకూర్ 4-0-31-1, కృనాల్ 3-0-45-0, రవి బిష్ణోయ్ 4-0-25-2, స్టొయినిస్ 1-0-10-0.

# ఒలింపిక్స్‌లో ఆడకుండా అడ్డుకుంటున్నాడు..

## రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై వినేశ్ ఆరోపణ

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు తన ఒలింపిక్ కలను భగ్నం చేసేందుకు యత్నిస్తున్నాడని స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఆరోపించింది.

ఈక్రమంలో ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో పాల్గొనకుండా తనను అడ్డుకోవాలని చూస్తున్నాడని తెలిపింది. 50 కిలోల విభాగంలో ఒలింపిక్ బెర్త్ కోసం ఫొగట్ ప్రయత్నిస్తోంది.



ఇందుకోసం ఈనెల 18 నుంచి కిర్గిస్థాన్‌లో జరిగే ఆసియా క్వాలిఫయింగ్ పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమైంది. కానీ ఆ టోర్నీకి తన కోచ్, ఫిజియోకు అక్రిడిటేషన్ రాకుండా డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ సంజయ్ సింగ్ అడ్డుకున్నాడని వినేశ్ ఆరోపించింది. అంతేకాదు..తనను డోపింగ్‌లో ఇరికించే ప్రమాదమూ లేకపోలేదని ఫొగట్ చెప్పింది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com